

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 21 జూన్ 2025



## బోయకొండ గంగమ్మ ఆలయంలో...
# దళారుల దందా

**ప్యాకేజీ దర్శనాలతో అమ్మవారి ఆదాయానికి గండి**

**కీలకపాత్రలో అవినీతి సిబ్బంది**
**భక్తులను దోచుకు తింటున్న వ్యాపారస్తులు**
**ఆలయంలో కనిపించని నిబంధనలు**
**దళారులను వదిలిపెట్టం... కార్యనిర్వాహణాధికారి**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం బోయకొండ గంగమ్మ తల్లి ఆలయంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. భక్తులు కోరుకునే కోరికలను తీర్చే బోయకొండ గంగమ్మ ఆదాయాన్ని దళారుల దందాతో గండిపడుతోంది. అలాగే దేవస్థానంలో పనిచేస్తున్న కొంతమంది అవినీతి సిబ్బంది అండదండలతో నిత్యం దళారులు తమ దందాలను కొనసాగిస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. అంతేకాకుండా దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఏర్పడిన వ్యాపారస్తులు సైతం తామేమి తక్కువ కాదంటూ అధిక రేట్లతో భక్తులకు చుక్కలు చూపెడుతున్నారు. మహా మహిమగల బోయకొండ అమ్మవారి సన్నిధానంలో కొంతమంది అయ్యవార్ల నుండి సిబ్బంది వరకు అమ్మవారికి చెందాల్సిన ఆదాయాన్ని ఏ విధంగా దోచుకోవాలో ఆ విధంగా దోచుకుంటూ లక్షలకు పడగలెత్తుతున్నారు. ఇక దేవాలయ పరిసరాలు ప్రాంతాలలో ఉండే కొంతమంది దళారుల అవతారం ఎత్తి ప్యాకేజీల పేరుతో అమ్మవారి దర్శనాలను అడిగిన వారికి చేయిస్తూ నెలసరి లక్షల రూపాయలను లబ్ధిపొందుతూ తమకు సహకరించిన అవినీతి సిబ్బందికి వాటాల సైతం అందిస్తున్నారని ఆరోపణలు. అలాగే అమ్మవారి తీర్థ ప్రసాదాల నుండి ప్రత్యేక దర్శనాల వరకు ఒక్కొక్క ప్యాకేజీలు నిర్ణయించి ఆ ప్యాకేజీల ద్వారా ఆలయ ఉన్నతాధికారి కళ్ళుగప్పి నిరంతరం తమకు కలెక్షన్లు తెచ్చిపెట్టే విధంగా ఓ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా ఎలాంటి నిబంధనలు పాటించకుండా కోట్ల రూపాయల అమ్మవారి ఆదాయాన్ని దోచుకు తిన్న దళారులు ప్రభుత్వం మారిన తమకేమి

మిగతా 8లో



## ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**5508 ప్రాంతాలలో వెన్యూ సామర్థ్యానికి తగ్గ విధంగా మొబిలైజేషన్ చేసుకోవాలి**
**జిల్లాలో 8.10 లక్షల మంది ప్రజలు యోగ కార్యక్రమాలలో పాల్గొంటారు**
**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**
నేడు నిర్వహించే 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి శనివారం నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గత నెల 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు అందరి అధికారుల సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందనిఅందుకు అధికారులను అభినందిస్తున్నానన్నారు. రేపటి రోజున జరగనున్న ప్రపంచ యోగ దినోత్సవం జిల్లాలో 5,808 ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాలలో నిర్వహించే యోగ కార్యక్రమానికి ఆ ప్రాంత సామర్థ్యాన్ని బట్టి

మిగతా 2లో

## వైభవంగా వకుళామాత ఆలయ తృతీయ వార్షికోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో వకుళామాత వారి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి సమీపాన పేరూరు బండపై వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామి తల్లియైన వకుళామాత ఆలయంలో శాస్త్రోక్తంగా ఉదయం నుండి రాత్రి వరకు కైంకర్యాలు నిర్వహించారు. ఉదయం 5.30 గంటల నుండి 6 గంటల వరకు సుప్రభాతం, ఉదయం 6-8గంటల వరకు నిత్య కైంకర్యాలు, మూలవర్లకు అభిషేకం, అలంకారం, నివేదన చేపట్టారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు

మిగతా 8లో



## ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా
# రెవెన్యూ శాఖ విధులను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్. డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
ప్రజలతో మమేకమై విధులను నిర్వహించాలని రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లాలో రెండవ రెవెన్యూ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల తో కలసి ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ డే సందర్భంగా రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండలాల వ్యాప్తంగా రెవెన్యూ డే సెలబ్రేషన్ నిర్వహించుకుంటున్నామన్నారు. రెవెన్యూ శాఖ అన్ని శాఖలతో పోలిస్తే ప్రాధాన్యత ఉన్న శాఖ అని, ప్రతి కలెక్టర్ కూడా రెవెన్యూ శాఖతోనే ముడిపడి ఉంటారన్నారు. రెవెన్యూ శాఖ అంటే ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బంది పెడుతున్నారనే అపోహ ప్రజలలో ఉన్నదని, అందులో మన శాఖపై అలాంటి అపోహలు రాకుండా చూడాలన్నారు. ప్రతి రెవెన్యూ అధికారి రెవెన్యూ శాఖకు గౌరవాన్ని తెచ్చేలా పనిచేయాలన్నారు. రెవెన్యూ కార్యాలయానికి విచ్చేసే ప్రతి ఒక్కరిని గౌరవంగా పలకరించాలన్నారు. వన్ ఫైల్, వన్ లైఫ్ అనే నినాదంతో రెవెన్యూ శాఖ పనిచేయాలని, పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి అంశంలో ముడిపడిన శాఖ రెవెన్యూ శాఖ అన్నారు. కావున పేద ప్రజల పట్ల జాలి దయ, కరుణ కలిగి ఉండా లన్నారు. మన అందరికీ కూడా రోజు వారి ఒత్తిడులు ఉంటాయని, ప్రభుత్వానికి, ప్రజలకి మనం ఒక వారధి లాగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. నన్ను కలవడానికి వచ్చే ప్రతి పిటీషనర్ సమస్య నేను వింటానని, అది వారికి కొంత మేరకు ఊరట నిస్తుందని, వారి సమస్యను తెలియజేయడానికి వారు ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసలకోర్చి వస్తారన్నారు. వారి సమస్యను వినడానికి వారి కోసం ప్రతి

మిగతా 2లో




# వాకాడు ఆర్టీసీ డిపోను తనిఖీ చేసిన ఆర్ఎం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ఆర్టీసీ బస్ డిపో పనితీరును రీజనల్ మేనేజర్ వెంకటరావు శుక్రవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఆయన డిపో గ్యారేజ్లోని యంత్ర మరమ్మత్తుల పనితీరుతో పాటు, స్టోర్లోని పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆయన డైలీ బస్సు' సర్వీసులు, బస్సులకు ఉపయోగించే ఇంధన రికార్డులు పరిశీలించారు. వాకాడు, కోట బస్టాండులో ప్రయాణీకులకు తగిన సౌకర్యాలను మెరుగు పరిచాలన్నారు. అలాగే గ్యారేజ్లో పనితీరును మెరుగు పరుచుకోవాలని ఆర్ఎం సిబ్బందిని ఆదేశించారు. డిపోలోని పలు సమస్యలను కార్మికులు ఆర్ఎం దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పరిష్కరిస్తామని ఆర్ఎం అన్నారు. ఈయన వెంట డిఎం పెంచలయ్య, ట్రాఫిక్ ఇన్చార్జీ బ్రహ్మయ్య, మెకానికల్ ఇన్చార్జీ' చంద్రయ్య, 'సిబ్బంది ఉన్నారు.

సూర్య ఎఫెక్ట్





## తహసిల్దార్ రామయ్యకు ఘనంగా సత్కారం

**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిషత్ కార్యాలయంలోని స్త్రీ శక్తి భవనంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవ సందర్భంగా మండలానికి చెందిన పలు టిడిపి నాయకులు బిజెపి నాయకులు తహసిల్దార్ రామయ్యను ఘనంగా సత్కరించారు. మండల టిడిపి కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సన్నారెడ్డి విజయ శేఖర్ శేఖర్ రెడ్డి, పాపా



రెడ్డి పురుషోత్తం రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, కోట శ్రీనివాసులు, హరీష్ నాయుడులు తాసిల్దార్ రామయ్యను పూలమాలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. మండల పథకంలో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన రెవెన్యూ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి డిపార్ట్మెంట్లలో దినోత్సవాలు ఉన్న ఇప్పటివరకు రెవిన్యూ డిపార్ట్మెంట్లో లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ దినోత్సవం కార్యక్రమాన్ని జీఓ ఇవ్వడం ఈ కార్యక్రమానికి విజయంగా జరుపుకోవడం గొప్ప పరిణామన్నారు. గూడూరు నియోజకవర్గం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. రెవిన్యూ దినోత్సవాన్ని జూన్ 20వ తేదీ జరుపుకుంటున్న రెవిన్యూ అధికారులకు, సిబ్బందికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సత్కారంలో విజయ్ శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో విజయ, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను శాప్ చైర్మన్ రవి నాయుడు టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో తిరుపతిలోని రుయా ఆసుపత్రి వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి వద్ద టీమ్ రవినాయుడు టీం సభ్యులందరూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



అనంతరం రుయా ఆసుపత్రి ఎదుట రోగులకు, అన్నార్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, తెలుగుయువత నాయకులు తోట వాసుదేవ, రంజిత్ నాయుడు, సునీల్ కుమార్ రెడ్డి, సుబ్బు యాదవ్, దిలీప్ రాయల్, బాబీ రాయల్, శరత్, రూపేష్, ధోనీ రెడ్డి, లోకేష్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపటిష్టంచేయండి.. ప్రజారోగ్యాన్ని పరిరక్షించండి

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పంచాయతీలో పారిశుధ్యాన్ని ప్రతిష్ట చేసి పంచాయతీ ప్రజానీకానికి మంచి ఆరోగ్యం కల్పించాలని సత్యవేడు నియోజకవర్గం వైసిపి నాయకుడు ఓడూరు ఉజ్వలరెడ్డి బత్తులవల్లం పంచాయతీకి ప్రభుత్వ సాధారణ బదిలీల్లో భాగంగా నూతనంగా పంచాయితీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన యూసఫ్ ఖాన్‌కు విన్నవించారు. పంచాయతీకి కొత్తగా వచ్చిన గ్రామ కార్యదర్శి యూసఫ్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం పంచాయతీ స్థితిగతులపై చర్చించి రానున్న వర్షాకాలంలో కాలానుగుణంగా వచ్చే



వ్యాధులను, విష జ్వరాలను అరికట్టేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు అలాగే గ్రామాల్లో, వాటర్ ట్యాంకులు, మురికినీటి కాలువలు, పాడుబడిన బావులు,మరాయు విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, అలాగే ఇళ్ళ పరిసరాల్లో ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు ప్రజలందరూ కాలానుగుణ వ్యాధులలు ప్రబలకుండా ఉండేందుకు స్థానిక వైద్యాధికారులు మరియు సంబందిత అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించి పంచాయతీ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూడాలని కోరారు.

## నారా భువనేశ్వరి ఒక నిశ్శబ్ధ ధైర్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కష్టాలకు వెరవని ధైర్యం, సమాజాన్ని సొంత కుటుంబంలా ప్రేమించే తత్వం, మహిళా జాతికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన నారా భువనేశ్వరమ్మ ఒక నిశ్శబ్ద ధైర్యం అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు కొనియాడారు. ఆయన



మాట్లాడుతూ నారా భువనేశ్వరికి 65వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, దివ్యాశీస్సులు అందించమని జయరాం రావు వీధి శీతలాంబకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, సంజాకుల మురళీకృష్ణ, పూల శేఖర్, రమేష్, మల్లికార్జున, విద్యుత్ సంస్థ ఉద్యోగ సంఘ నాయకుడు ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

యోగాసనాలు వేసే వారిని మొబిలైజ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వారందరికీ కూడా వెన్యూ, యోగాసనాలు నిర్వహించే సమయాన్ని ముందస్తుగానే తెలియజేయాలన్నారు. ప్రతి వెన్యూ వద్ద చక్కటి పబ్లిక్ అడ్రస్ సిస్టంను, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత ఉదయం 10 గంటల లోపే ఆ కార్యక్రమం ఫోటోలు వీడియోలను సంబంధిత ఆప్ నందు సక్రమంగా అప్లోడ్ చేయడం మరువరాదన్నారు. ఈ అంశం లో వెన్యూ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సకాలంలో డాటాను అప్లోడ్ చేసినప్పుడే మనం నిర్వహించిన యోగా కార్యక్రమం విజయవంతమైనట్లుగా భావించాలన్నారు. అన్ని వెన్యూలలో తాగునీరు, స్నాక్స్,టాయిలెట్స్ తదితర కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి వెన్యూ వద్ద మెడికల్ క్యాంపులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా ,మండల, డివిజన్అధికారులందరూ ఈ యోగా కార్యక్రమంలో తమ సిబ్బందితో కలిసి తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రజా ప్రతినిధులందరూ పాల్గొనేలా ప్రత్యేకంగా సంబంధిత అధికారులు వారిని ఆహ్వానించాలన్నారు. యోగ ఇన్స్ట్రక్టర్లను అని ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకొని యోగా చేసే వారికి చక్కటి సూచనలు జారీ చేస్తూ యోగా చేయించేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో స్థానిక క్రీడ మైదానంలో మె సానికల్ గ్రౌండ్ ఉదయం 7గంటల నుండి 8 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, సీనియర్ సిటిజెన్లు, విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు పాల్గొన విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాల జారీ చేశారు. మండల ప్రత్యేక అధికారులు వారి వారి మండల ప్రధాన కేంద్రంలో కార్యక్రమాలను పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు.

## రెవెన్యూ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రెవెన్యూ శాఖ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని రామచంద్రపురం మండల తాసిల్దార్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ ఉద్యోగులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారంలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర ఎనలేనిది అన్నారు. భూముల రికార్డుల నిర్వహణ హద్దులు నిర్ణయం వంటి ఎన్నో సేవలు ప్రజలకు అందించి వివాదాలు లేకుండా చేయటంలో రెవెన్యూ ఉద్యోగస్తులు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి అమృత, ఆర్ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే గాలి భాను జన్మదిన సందర్భంగా ఆలయంలో పూజలు

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ జన్మదినం సందర్భంగా నగరి కరియమణిక్యస్వామి గుడి యందు ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, నగరి నియోజకవర్గమును అభివృద్ధి చేయాలని. ఆ కలియుగ దైవం ఆయనని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని దైవ్యాన్ని కోరామని తెలిపారు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా రెవెన్యు శాఖ విధులను నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కరు ఒక నిమిషం సమయం కేటాయించాలన్నారు. ప్రజా సమస్యలపై వారంలో కనీసం క్షేత్ర స్థాయిలో ఒకరోజు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తే ప్రజలు రెవెన్యూ శాఖను గౌరవిస్తారన్నారు. రెవెన్యూ శాఖలో ఫైళ్లను సక్రమమైన మార్గంలో పంపిస్తే త్వరితగతిన పనులు పూర్తి అవుతాయని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ ద్వారా ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ పరమైన సేవలను ప్రజలకు అందించాల్సి ఉందన్నారు. అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు.రెవెన్యూ శాఖపై ప్రజలలో ఎటువంటి చులకన భావం ఏర్పడకుండా గౌరవం పెరిగేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిపై వుందన్నారు. క్రింది స్థాయి అధికారి నుండి పై స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ వారి బాధ్యత మేరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సమస్యలపై వచ్చు ప్రజలకు వారి సమయం వృధా కాకుండా, కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వారికి నిర్దేశిత సమయం కేటాయించి ఆ సమయంలోపు సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూకి సంబంధించిన సమస్యలన్నింటిని రెవెన్యూ సిబ్బంది ఎటువంటి జాప్యం లేకుండాచేయాలన్నారు. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సమస్యను మనదిగా భావిస్తూ పరిష్క





రించేలా చూడాలన్నారు. అప్పుడే రెవెన్యూ శాఖ పట్ల ప్రజలలో గౌరవ భావం పెరుగుతుందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ విలేజ్ రెవెన్యూ అధికారి నుండి మండల, డివిజన్ జిల్లా స్థాయి అధికారి వరకు రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకు వచ్చేలా ప్రతి ఒక్కరూ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రజల పట్ల గౌరవప్రదంగా మెలగాలని, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని తద్వారా శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వారు చేసే సేవలను గుర్తించి జూన్ 20వ తేదీని రెవెన్యూ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజలలో రెవెన్యూ సిబ్బంది అంటే చులకన భావం ఉందని దానిని పూర్తిగా మార్చాల్సిన అవసరం మనపై ఉందన్నారు. కార్యాలయాలకు వచ్చిన రైతులతో గౌరవంగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర సెక్రటరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ ఉదోగులకు శిక్షణ అవసరమని, తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పలువురు తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దారులు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్, శివశంకర్ నాయక్,ల్యాండ్ అండ్ సర్వేశాఖ అధికారి అరుణ్ కుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిఆర్ఓ బాబయ్య, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, కలెక్టరేట్ రెవిన్యూ సిబ్బంది, జిల్లాలోని తహసీల్దార్లు, రిటైడ్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్య యోగా సాధనతో వ్యక్తిత్వ వికాసం సాధ్యం

**కుప్పం, మేజర్‌న్యూస్:** నిత్య యోగా సాధనతో వ్యక్తిత్వ వికాసం సాధ్యమంటూ విద్యార్థులకు బీ.సీ.ఎస్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి. నాగరాజ్ పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కుప్పం డిగ్రీ కళా శాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసిఎస్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక, శారీరిక ఒత్తిడి ఎక్కువగా వుంది దీనిని అధిగమించడానికి యోగా సాధన ఉత్తమమైన మార్గమని దీనిని ప్రతి ఒక్కరు ఆచారించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వైస్ చైర్మన్ సాగర్ రాజు మాట్లాడుతూ నిత్య యోగసాధన ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని పొందవచ్చునని తెలిపారు. విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ డి.సుధారాణి, అధ్యాపకబృందం యోగా ఆసనాలు, ప్రాణాయమం చేశారు.



## ఐటీఐలో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో మిగిలిపోయిన కోర్సులకు రెండవ విడత దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రధాన అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో మిగిలి ఉన్న ఒక సంవత్సరం కోర్సులకుకంప్యూటర్, డ్రెస్ మేకింగ్, డీజిల్ మెకానిక్, రెండు సంవత్సరాల కోర్సుకు ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్, మెకానిక్, పిట్టర్‌లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధాన అధికారి తెలిపారు. దరఖాస్తు చేయదలుచుకున్న అభ్యర్థులు జూలై 15 సాయంత్రం లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జూలై 17వ తేదీ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫై చేయించుకుని జూలై 21 ఉదయం 10 గంటలకు జరుగు ఇంటర్వ్యూలకు విద్యార్థులు హాజరు కావాలని కోరారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు ఫోటోలు, వెరిఫికేషన్ ఫామ్ తో వెదురుకుప్పం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ నందు హాజరుకావాలని కోరారు.

## విశ్వరూప దర్శనంలో కాలభైరవ స్వామి

**నగరి, మేజర్‌న్యూస్:** నగిరి మున్సిపాలిటీ నగిరి పట్టణంలో వెలసి ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో విశేష అష్టమి సందర్భంగా ప్రత్యేక అభిషేకం పూజలు జరిగాయి. పాలు, పంచామృతం, పన్నీరు, కొబ్బరిబోండా చందనం, కదంబం, మొదలగు సుగంధ ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అజ్ఞాత భక్తులు ఒకరు 50 లీటర్ల పాలతో ప్రత్యేకంగా అభిషేకం చేశారు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశ్వరూప దర్శనం చేసుకున్నారు. పాల్గొన్న మహిళలంద రికీ పసుపు కొమ్ములు విభూది ప్రసాదములు ఆలయం నిర్వాహకులు అందజేశారు. మధ్యాహ్నం సుమారు 350 మందికి పైగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు.



## శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఓదార్పు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి. మాజీ శాసన సభ్యులు పల్లా సింహాచలం ఇటీవల మృతి చెందారు. శుక్రవారం విశాఖ పట్నంలో పల్లా శ్రీనివాస్‌ని పరా మర్శించి సింహాచలం చిత్ర పటా నికి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని తిరుపతి అర్బన్ మండలం తహసీల్దార్ సురేష్ బాబు అన్నారు. బదిలీలో భాగంగా రేణిగుంట మండలం నుండి విచ్చేసి తిరుపతి అర్బన్ మండలం తహసిల్దార్‌గా శుక్ర వారం బాధ్యతలను చేపట్టారు. ఆయన మాట్లా డుతూ తిరుపతి అర్బన్ పరిధిలోని ప్రభుత్వ భూములు ఆక్రమించిన, వంకలు వాగులు, చెరువు పోరంబోకులు కబ్జా చేయడానికి ప్రయ త్నిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల రెవెన్యూ అధికారు లు ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా చూసుకొని ప్రభుత్వ భూములలో బోర్డులు నాటాలని, అలాగే సచివాలయం సిబ్బంది ఎల్లప్పుడు ప్రజల సర్టిఫికెట్లు ఇతరత్రా సేవలు కొరకు అందుబాటులో ఉండాలని సూచించారు.



## విద్యార్థులకు ఉచిత డయాబెటిస్ మెడికల్ క్యాంప్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తూర్పుమొసాల వద్ద గల మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు ఈనెల 21వ తేదీ శనివారం విద్యార్థులకు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ మెడికల్ క్యాంపు నిర్వహించి అలాగే స్కూల్ కమిటీ వాసవి క్లబ్ సభ్యుల అధ్యక్షతన నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తామని శుక్రవారం వాసవి క్లబ్ స్కూల్ కమిటీ సభ్యులు తెలిపారు.

## నిరుద్యోగులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చదువుకున్న నిరుద్యోగులను ఆదుకోవ డమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ అన్నారు. గంగాధర్ నెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం జాబ్ మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే థామస్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగులైన యువతీ యువకులను ఆదుకోవడానికి రాష్ట్రానికి పలు కంపెనీలను తీసుకొని వచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఎంచుకున్నారని ఆయన అన్నారు. జాబ్ మేళాకు 20 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు హాజరయ్యారు. ఇంటర్వ్యూ లో ఎంపికైన వారికి అపాయింట్మెంట్ లెటర్‌ను ఎమ్మెల్యే అందజేశా రు. ఇంటర్వ్యూలో ఫెయిల్ అయిన వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి అపాయింట్మెంట్ ఇచ్చే బాధ్యతను కంపెనీలు తీసుకుంటాయని ఎమ్మెల్యే తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి సుమారు 500మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు.



## కలెక్టర్ మామిడి రైతులతో ముఖాముఖి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఏ, బి, సి ఫ్రూట్స్ అన్నూరుయూనిట్ 4 జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద మామిడి రైతులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ముఖాముఖి నిర్వహిం చారు. అనంతరం మామిడికాయల కొనుగోలుపై రైతులతో జ్యూస్ ఫ్యాక్టరీ మేనేజర్‌తో ప్రజా ప్రతినిధులతో అవగాహన కార్యక్రమం నిర్వహించి. రాష్ట్ర ప్రభుత్వం మామిడికాయ రైతులను పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మామిడి మద్దతు ధరను టోకెన్ ఇచ్చే ప్రక్రియను తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.. రైతులు ఉద్దేశించి మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ రైతు అధ్యక్షుడు నాగేశ్వరరాజు, జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ పొన్న యుగంధర్, మండల తాహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, జ్యూస్ ఫ్యాక్టరీ మేనేజర్ వెంకటేష్, కార్వేటి నగరం సిఐ హనుమంతప్ప,వ్యవసాయ అధికారి హేమలత పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదినం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలతో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. కేక్ కట్ చేసి నారా భువనేశ్వరికి జన్మదినం శభాకాంక్షలు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొజ్జల బృందమ్మ . బొజ్జల రిషితా రెడ్డి కేక్ కట్ చేసి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు.





## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో అవకాశం కల్పించాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఈరోజు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సచివాలయ ఉద్యోగుల బదిలీల సమస్యల మీద గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య, ఇతర సంఘాల ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు మాట్లాడుతూ బదిలీల జీవో 05 వలన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు మానసికంగా ఆందోళన చెందుతున్నారు. సొంత మండలం లేదా సొంత మున్సి పాలిటీల్లోనే బదిలీలు అవకాశం కల్పిస్తూ జీవో నెంబర్ 05 సవరించా లని వార్డు గ్రామస్థాయి అధికారులను సొంత మండలాల్లో పనిచేయ కూడదు అనే నిబంధన ఎంతవరకు సమంజసమని చాలీచాలని జీతాలతో రికార్డు అసిస్టెంట్ కన్నా తక్కువ పే స్కేల్ ఉన్న ఉద్యోగుల ను సొంత మండలాల్లో సొంత మునిసిపాలిటీల్లో కాకుండా మండల స్థాయి గెజిటెడ్ ఆఫీసర్ లాగా ఇతర మండలాలకు పంపించడం సరి కాదని ప్రభుత్వం ఈ విషయం మీద సానుకూలంగా స్పందించి సచి వాలయ ఉద్యోగ కుటుంబాలకు న్యాయం చేయాలని వారు ప్రభు త్వాన్ని కోరారు. అదే విధంగా అంతర జిల్లాల బదిలీలకు అవకాశం కల్పించాలి ఇతర సమస్యలైన ఇప్పటివరకు రెండు నోషనల్ ఇంక్రి మెంట్స్ పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా మంజూరు చేయాలని సుమారు 2,40,000 మంది వాలంటీర్ల చేస్తున్న పనిని ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు అనేక రకమై న సర్వేలతో తలకు మించిన పని భారాన్ని మోస్తున్నారని వారు తెలియజేశారు. ఇప్పటివరకు సర్వీస్‌లో చేరి సుమారు ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కొన్ని శాఖల ఉద్యోగు లకు సచివాలయ ఉద్యోగికి ప్రమోషన్ ఛానల్స్ కల్పించబడ లేదన్నారు. కావునా ప్రమోషన్ ఇచ్చిన తర్వాత రేషనలైజేషన్ చేస్తే సచివాలయ ఉద్యోగులందరికీ కూడా న్యాయం జరుగుతుందని ప్రభుత్వం దీని మీద ఉన్నత స్థాయి కమిటీ వేసి ఉద్యో గుల సమస్యలన్నీ అధ్యయనం చేసిన తర్వాతే రేషనలైజేషన్, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగ సంఘ నాయకులు నీలకంఠేశ్వర్ విద్యాసాగర్ సురేష్ లోకేష్ నాగమోహన్ నవీన్ గణేష్ నరేంద్ర సుధారాణి గీత మణెమ్మ లక్ష్మీ ప్రియ లావణ్య స్వాతి రూపా దేవి కవిత సరస్వతి చాణిక్య తేజస్విని పూర్ణిమ నేతాజీ అలీ అక్బర్ దిలీప్ ప్రసాద్ నారాయణ పాల్గొన్నారు.




**PALAMANER MUNICIPALITY**
**e-Procurement - Tender Notice**
Roc. No.155/2024-25-E1, dated:21.06.2025
Tender Notice Nit No: 56 & 58 Rs.9.45Lakhs

| | | |
|---|---|---|
| 1. | No.of Works General Funds | : 03 Nos |
| 2. | T.S.Amount/E.C.V.Amount | : 9.45 Lakhs |
| 3. | Bid Document Downloading Start Date | : 20.06.2025 at 3.00PM |
| 4. | Bid Document Downloading End Date | : 27.06.2025 at 3.00PM |
| 5. | Bid Document Submission Closing Date | : 27.06.2025 at 3.30PM |
| 6. | Price Bid Opening Date | : 27.06.2025 at 3.31PM |
| 7. | Name & Address of the Concerned Officer | : Commissioner Palamaner Municipality Palamaner - 517 408 |

Further details can be seen @ 'e'procurement market place at https://tender.apeprocurement.gov.in from 20.06.2025 at 3:00PM

**Commissioner**
Palamaner Municipality



## ఘనంగా కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి శుక్రవారం కోలా ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఆధ్వర్యంలో చిత్తూరు బిజెపి నాయకులు శ్రీకాళహస్తిలో కోలా ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్టి బాబు కొల్లా, రామభద్ర, కరుణాకర్ సిద్దు, ఉదయ్, సోమనాథ్ గౌడ్, రెడ్డి మస్తాన్, శేషాద్రి, సుబ్బారెడ్డి, సేతు కుమార్, ప్రసాద్, హేమచంద్ర, మణివర్మ, గురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల కంటే మెరుగైన మద్దతు ధర కూటమి ప్రభుత్వమే అందిస్తుంది

**- మామిడి రైతులను ఐదేళ్లు పట్టించుకోని వైకాపా ఇప్పుడు డ్రామాలు వేస్తోంది**
**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా మామిడి రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను కూటమి ప్రభుత్వం మాత్రమే అందిస్తోందని, పక్కన తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో మన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రాయితీ ధర రూ.4 కంటే తక్కువ ధరకే తోతాపురిని ఫ్యాక్టరీలు కొంటున్నాయనే విషయాన్ని వైకాపా నాయకులకు గుర్తుపెట్టుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. తాను అవగాహన లేకుండా మాట్లాడుతున్నని వైకాపా నాయకుడు విజయానంద రెడ్డి చేసిన ఆరోపణలు తిప్పికొట్టారు. మామిడి రైతులను గడిచిన ఐదేళ్లు పట్టించుకోని వైకాపా ప్రభుత్వం, వైకాపా నాయకులు ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఒకవైపు ఫ్యాక్టరీల్లో నిల్వలు పేరకపోవడం, మరోవైపు దిగుబడి పెరగడంతో డిమాండ్ తగ్గి రైతులు ఇబ్బంది పడుతుంటే.. కూటమి ప్రభుత్వం, అధికార యంత్రాంగం రైతులకు న్యాయం చేయడానికి తీవ్రంగా కృషి చేస్తుందని, నిత్యం ఫ్యాక్టరీ వాళ్ళతో సమన్వయం చేసుకొని రైతులకు కనీసం మద్దతు ధర దక్కేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత వైసీపీ పాలనలో పరిశ్రమలు సిండికేట్ గా మారి రైతులకు గిట్టుబాటు ధర దక్కకుండా చేసిన విషయం రైతులకు గుర్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని, రైతుల చివరి మామిడికాయ కొనేంతవరకు కూటమి ప్రభుత్వం, యంత్రాంగం శ్రమిస్తుందన్నారు.

## నేడు 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**- టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సూచనలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ చాంబర్ లో జెసి శుభం బన్సల్ తో కలిసి శనివారం నాడు నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గత నెల 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు అందరి అధికారుల సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందనిఅందుకు అధికారులను అభినందిస్తున్నానన్నారు. నేడు జరగనున్న ప్రపంచ యోగ దినోత్సవం జిల్లాలో 6200 ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాలలో నిర్వహించే యోగ కార్యక్రమానికి ఆ ప్రాంత సామర్థ్యాన్ని బట్టి యోగాసనాలు వేసే వారిని మొబిలైజ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వారందరికీ కూడా వెన్యూ యోగాసనాలు నిర్వహించే సమయాన్ని ముందస్తుగానే తెలియజేయాలన్నారు. ప్రతి వెన్యూ వద్ద చక్కటి పబ్లిక్ అడ్రస్ సిస్టంను, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత ఉదయం 10 గంటల లోపే ఆ కార్యక్రమం ఫోటోలు వీడియోలను సంబంధిత ఆప్ నందు సక్రమంగా అప్లోడ్ చేయడం మరువరాదన్నారు. ఈ అంశంలో వెన్యూ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సకాలంలో డాటాను అప్లోడ్ చేసినప్పుడే మనం నిర్వహించిన యోగా కార్యక్రమం విజయవంతమైనట్లుగా భావించాలన్నారు. అన్ని వెన్యూలలో తాగునీరు, స్నాక్స్,టాయిలెట్స్ తదితర కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి వెన్యూ వద్ద మెడికల్ క్యాంపులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా ,మండల, డివిజన్అధికారులందరూ ఈ యోగా కార్యక్రమంలో తమ సిబ్బందితో కలిసి తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రజాప్రతినిధులందరూ పాల్గొనేలా ప్రత్యేకంగా సంబంధిత అధికారులు వారిని ఆహ్వానించాలన్నారు. యోగ ఇన్స్ట్రక్టర్లను అని ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకొని యోగా చేసే వారికి చక్కటి సూచనలు జారీ చేస్తూ యోగా చేయించేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో స్థానిక తారక రామారావు స్టేడియం నందు జరిగే యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు. అన్ని ఏర్పాట్లను ఈరోజు సాయంత్రం లోపు పూర్తి చేస్తామని, జిల్లాలోని వెన్యూ ఇన్చార్జిలకు, మున్సిపల్ కమిషనర్లకు ఎంపీడీవోలకు తగు సూచనలు కూడా జారీ చేసి రేపటి రోజున నిర్వహించనున్న ప్రపంచ యోగ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేలా కృషి చేస్తామని వారు కలెక్టర్ కు తెలిపారు.

## వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

**- నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ పరిధిలో అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ నగరంలోని ప్రజల నుండి వచ్చిన ఫారం 6, 7,8 వంటి దరఖాస్తులను బి.ఎస్.ఓ.లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను ఇంకా నియమించలేదని, త్వరగా నియమించుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించామని, వాటి వివరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రతినిధులను కోరారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. పార్టీల ప్రతినిధులు ఇచ్చిన గడువు లోపు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యలను సకాలంలో పరిష్కరించండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని మేయర్ ఎస్ అముద అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం ప్రజా దర్బార్‌లో జరిగిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రజలు సమర్పించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి వేగంగా పరిష్కరించాలన్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 22 వినతులు అందాయి. ఎంఈ వెంకటరామి రెడ్డి, డిప్యూటీ తహసిల్దారు ఇబ్రహీం, హౌసింగ్ ఏఈ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నేటి యోగాంధ్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**-ఎస్వీయు విసి సిహెచ్.అప్పారావు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేడు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, స్థానిక శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు జరుగనున్న యోగాంధ్ర - 2025 కార్యక్రమానికి పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య సిహెచ్.అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తెలియజేశారు. శుక్రవారం మీడియాతో వారు మాట్లాడుతూ భారత ప్రధాని విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి హాజరవుతున్న సందర్భంగా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం శనివారం ఉదయం 5.45 గంటల నుంచి 7.15 వరకు ఎస్వీయూ తారకరామ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందని, యూనివర్సిటీ నుంచి 2,500 మంది,తిరుపతి జిల్లా కలెక్టరు వారి పక్షాన 4 వేల మంది,దాదాపు 7 వేల మందితో యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్వీయూ ఉపకులపతి,తిరుపతి జిల్లా కలెక్టర్,తదితర పరిపాలన యంత్రాంగం హాజరవుతున్నారని, అందరూ ఒకే విధమైన టీ షర్టులు ధరించి,కార్యక్రమంలో పాల్గొంటారని,ఎస్వీయూ గ్రౌండ్ లో మొత్తం కార్పెట్లతో సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. నేటి కార్యక్రమం ఈ డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించడం జరుగుతుందని, విశ్వవిద్యాలయంలోని ప్రతి విద్యార్థి, ఉద్యోగులు పాల్గొంటారని వారు తెలియజేశారు. ఎస్వీయు క్యాంపస్ లోని విద్యార్థులకు గత నెల 21 నుంచి శిక్షణ తరగతులు క్యాంపస్ లోని అన్నమయ్య భవన్ ,బాస్కెట్ బాల్ కోర్టు తదితర ప్రాంతాల్లో జరుగుతున్నాయి. కాగా ఈరోజు యస్వీయూ ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి ఆధ్వర్యంలో ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసులు ఆధ్వర్యంలో అధ్యాపకులు విద్యార్థులు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించండి

**- పంటపొలాలను, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోండి**
**- అటవీశాఖ అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో.. చిత్తూరు పార్లమెంటు పరిధిలో.. గజరాజులు బీభత్సం సృష్టిస్తున్న నేపథ్యంలో.., అన్నదాతలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.. వారి ప్రాణాలకు భద్రత కరువైంది. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు గ్రహించి, రైతుల రక్షణకు కల్పించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సంబంధిత అధికారులకు సూచించారు. అదే సమయంలో ఏనుగుల బారి నుండి పంట పొలాలు, ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో అడవులకు సమీపంలో ఉన్న పంట పొలాల పై గజరాజులు విరుచకపడుతూ బీభత్సం సృష్టిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. శుక్రవారం ఢిల్లీ నుంచి స్పందించారు. ఏనుగుల రాకను అడ్డుకునేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినా, ఏదో మార్గాన అడవుల నుంచి ఏనుగులు జనావాసాల్లోకి వస్తూ అలజడి సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులు కూడా ఆమేరకు జాగ్రత్తలు తీసుకుంటున్నా గజరాజులు తమ ఉనికిని చాటుతూ రైతన్నలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. దీంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొందరు రైతులైతే ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకునేందుకు తమ ప్రాణాలనే ఫణంగా పెడుతూ..,వారి కుటుంబాలను వీధిన పడేస్తున్నారని ఎంపీ దగ్గుమళ్ళ ఆవేధన వ్యక్తం చేశారు. ఏనుగుల దాడుల నుంచి తమకు రక్షణ కల్పించాలని రైతులు తనకు మొరపెట్టుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇదే అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.అటవీశాఖ అధికారులు కూడా గజరాజుల బారి నుంచి అన్నదాతలకు రక్షణ కల్పించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా బిజెపి నేత కోలా ఆనంద్ జన్మదినం వేడుకలు




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిజెపి నేత కోలా ఆనంద్ జన్మదినం వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తిలోని తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా నుండి అభిమానులు పార్టీలకు అతీతంగా హాజరై జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి పట్టణం. ఏర్పేడు. రేణిగుంట. తొట్టంబేడు. శ్రీకాళహస్తి మండలాల బిజెపి నాయకులు. కార్యకర్తలు. అభిమానులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు. శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరా స్వామీ దర్శనం చేసుకుని, స్వామీ అమ్మవార్ల ఆశీస్సులుతో ప్రారంభమైన కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా వాడవా డలా నుంచి వేలాదిగా వచ్చిన పార్టీలు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా పుట్టినరోజు సందర్భంగా పలువురు దుశ్శాలావలు కప్పి, గజ పూలమాలలతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు కోలా ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు కోలాహలంగా నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోరే ప్రజా సేవకుడు, నిరంతర శ్రామికుడు, ప్రజలు కోసం, ప్రగతి కోసం, నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ప్రజానాయకుడు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అని పలువురు సిటిజన్లు చర్చించు కుంటున్నారు. అందులో భాగంగానే వాడవాడలా జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి అద్భుతమైన పాలన అంది స్తూ ఏడాది కాలం పూర్తి చేసుకుందని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి కోలా ఆనంద్ అన్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వివిధ పార్టీలు నాయకులు, కార్య




కర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రింట్. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు తితిదే పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వివిధ ప్రాంతాల్లో నుంచి తరలి వచ్చి పార్టీలకు, కుల మతాలకు అతీతంగా

# అక్టోబర్ 2లోపు రామాపురంలో చెత్త నిర్వహణ పూర్తి చేయండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రామాపురం డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను అక్టోబర్ 2 లోపు నిర్వహణ పూర్తి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రామాపురంలోని చెత్త డంపింగ్ యార్డు ను అధికారులతో కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డులో ఉన్న చెత్త నిర్వహణ అక్టోబర్ 2లోపు పూర్తి చేయాలని అన్నారు. యంత్రాలు, కార్మికులను పెంచి త్వరగా చేయాలని అన్నారు. అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా మొత్తం నిర్వహణ చేయాలని అన్నారు. ప్రతిరోజూ ఎంత చెత్త నిర్వహణ చేస్తున్నారనే విషయాలను ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్,మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, జిగ్నా సంస్థ ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.



# కుప్పం ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందన

**తిరుపతి రెవెన్యూ , మేజర్‌న్యూస్:** కుప్పం నియో జకవర్గంలో అప్పు కట్టలేదని ఒక మహిళని తన కన్న కొడుకు ఎదుటే చెట్టుకు కట్టేసి దాడి చేసి న సంఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ఓ దినపత్రికలో ప్రచురించిన వార్తను అనుసరించి కేసు సుమోటోగా నమోదు చేశామని ఇదే ఘటనపై ఎంపీ గురుమూర్తి ఇచ్చిన ఫిర్యాదును కూడా ఈ కేసుతో కలిపి పరిగణలోకి తీసుకున్నామని తెలియ జేశారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనను మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనగా పరిగణిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి.జి.పిని పూర్తి నివేదికను రెండు వారాలలోగా సమర్పించాలంటూ జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఇలాంటి అమానుష చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని కమిషన్ హితవు పలికింది.

# కేశవుల రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం హొసకోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేశవులు రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. శుక్రవారం వెదురుకుప్పం మండలం ఆలమడుగు గ్రామంలోని మృతి చెందిన కేశవుల రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెలుగుదేశం పార్టీ నుంచి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం తో పాటు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చులను త్వరలో మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో టిడిపి నాయకులు లోకనాథ్ రెడ్డి, మోహన్ మురళి, సుధాకర్ రెడ్డి, సుధాకర్, దామోదర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రామారావు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం.. భూమి పూజ కార్యక్రమం ఎంతో సంతోషదాయకం

**-ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతం లోని ఆర్టీసి. బస్టాండ్ సమీపంలో ఆంధ్రుల ఆరాధదైవం, యుగ పురషుడు తెలుగుదేశం పార్టీ సృష్టికర్త, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అధి దులుగా . స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మరియు ఆరు మండలాల తెదేపా మండల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా. నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు అనతి కాలంలో పార్టీ పెట్టి ముఖ్యమంత్రి పీఠం ఎక్కి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అనగారిన వర్గాలకు రాజకీయ నేర్పిన నందమూరి తారక రామారావు అని అన్నా రు. అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకమని తెలిపా రు. పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి సూళ్లూరుపేటలో ఎన్టీ రామారావు విగ్రహ ప్రతిష్ట చేయాలని ఎన్నోసార్లు అనుకున్నామని కానీ ఏర్పాటు చేయ లేక పోయామని అయితే ఈరోజు సూళ్లూరు పేట నియోజక వర్గం ఆడ పడుచు అయిన ఎమ్మెల్యే డా. ఎన్ విజయ శ్రీ చేతుల మీదుగా ఆ శుభ ముహూర్తం రావడం ఎంతో సంతోషకరమన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహ ప్రతిష్టకు సహాయ సహకారాలు అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త తెదేపా నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్‌కు నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. పై కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకులు తిరు మూరు సుదాకర్ రెడ్డి, కొక్కు శంకరయ్య, పచ్చ మాధవ నాయుడు, ఎ.జి.కిషోర్, సురేష్ నాయుడు, మోడా సాయి, పెంచలయ్య, బుజ్జి, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# శ్రీసిటీ ని సందర్శించిన ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంతోష్ రావు శ్రీ సిటీని సందర్శించి పారిశ్రామిక వినియోగదారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో విద్యుత్ సరఫరా విద్యుత్ అంతరాయాలు మరియు వోల్టేజ్ హెచ్చుతగ్గులను నియంత్రించుటకు ఏపీఎస్పీడీసీఎల్ ఏపీ ట్రాన్స్కో సిబ్బందికి మరియు శ్రీ సిటీ పారిశ్రామిక వినియోగదారులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ సమావేశంలో ఏపీ ట్రాన్స్కో డైరెక్టర్ జెవి రావు ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కె.గురవయ్య ఏపీ ట్రాన్స్కో చీఫ్ ఇంజనీర్ కృష్ణ కుమార్, సిజిఎం ఓ అండ్ ఎం వరకుమార్, ఏపీఎస్పీడీసీఎల్ సూపర్ ఇంటెండింగ్ ఇంజనీరు సురేంద్ర నాయుడు, ఏపీ ట్రాన్స్కో సూపర్ ఇంటెండింగ్ ఇంజనీరు కరుణాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుత్తూరు దేవా ఆశీర్వాదం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ %వీ=ు% రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు (శ్రీసిటీ), జే ఈ జగదీష్, ఎల్ ఐ కార్తీక్, ఎల్ ఏం పీసీ బాబూనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



## రేణిగుంట తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** మండల తహశీల్దార్ గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతల స్వీకరించారు. శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయం ఆయనకు రేణిగుంట డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వీఆర్ఏల సంఘం నాయకుడు హరి, రెవిన్యూ సిబ్బంది శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. సాధారణ బదిలీల్లో భాగంగా రేణిగుంట తాసిల్దార్ విధులు నిర్వహిస్తున్న సురేష్ బాబు తిరుపతి అర్బన్ కు బదిలీ అయ్యారు.

## పల్లా సింహాచలంకు నివాళులు అర్పించిన చంద్రశేఖర్ నాయుడు



**సత్యవేడు, మేజర్ న్యూస్:** ఇటీవలే మరణించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ శాసనసభ్యులు పల్లా సింహా చలం చిత్రపటానికి మద్దిపట్ల సూర్యప్రకాష్,నాదెండ్ల బ్రహ్మం చౌదరి సత్యవేడు పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, డాక్టర్ శ్రీపతి బాబు ,కాసారనేని జశ్వంత్ ఆనంద్ గౌడ్, వెంకటప్పతో కలసి వారి స్వగృహంలో శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల జీతాలు పెంచి సంక్షేమ పథకాలు అమలు చేయాలి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని ఐదోరోజు కొనసాగిన నిరసన కార్యక్రమం లో శుక్రవారం మున్సిపల్ కార్మికుల సంఘం సభ్యులు శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచి సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## యోగేంద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**- మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం జయప్రదం చేయాలని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీబీ నాయుడు ఒక ప్రకటనలో కోరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలతొ ముందుకు పోతున్న మాజీ శాసనసభ్యులు ఎస్సివి నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 21 న విశాఖపట్నంలో జరుగుతున్న యోగేంద్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం మాజీ శాసన సభ్యులు ఎస్సీ వి నాయుడు నివాసంలో శనివారం యోగేంద్ర కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ వి నాయుడు పాల్గొని, ఆయనతో పాటు శ్రీకాళహస్తి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొని, విజయవంతం చేయాలని ఎస్సి వి యూత్ తెలియజేశారు.

## యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శనివారం జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా జరుపుకోవాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. శుక్రవారం వెదురుకుప్పం, ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది ముందుగా నిర్ణయించిన తొమ్మిది వేదికలలో యోగాంధ్ర దినోత్సవం వేడుకలను వైభవంగా జరుపుకోవాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూశాఖ దినోత్సవంలో తహశీల్దార్ సుధీర్ రెడ్డి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** జననం నుంచి మరణం వరకు అనేక సేవలతో నిత్యం ప్రజల తో మమేకమైన గొప్ప చరిత్ర రెవెన్యూశాఖ దేనిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యాలయం చుట్టూ ప్రదక్షణ చేసే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి రెవెన్యూ దినోత్సవంలో వరదయ్యపాలెం తహశీల్దార్ సుధీర్ రెడ్డి సందేశం తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవా రం రెవెన్యూ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోసి పంచి పెట్టారు. నిత్యం ప్రజలతో మమేకమై అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తహశీల్దార్ సుధీర్ రెడ్డి రెవెన్యూ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. మనిషి పుట్టిన నాటి నుంచి మరణం వరకు వివిధ ధృవీకరణపత్రాలు, భూసమస్యలు,ఇంటి పట్టాలు రేషన్ కార్డులు వివిధ సంక్షేమ పథకాలను మంజూరులో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న రెవెన్యూ శాఖలో పని చేస్తున్నందుకు గర్వపడుతూ ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తహశీల్దార్ సుధీర్ రెడ్డి రెవెన్యూ ఉద్యోగులు వీఆర్వో లను సిబ్బందిని కోరారు.

## శ్రీకాళహస్తిలో జనసేన నాయకులు సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి జిల్లా కార్యాలయంలో జనసేన కార్యకర్తలు. వీర మహిళలు మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కొట్టె సాయి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏరాజకీయ నాయకుడూ చెయ్యని విధంగా 9.6 కోట్ల రూపాయలు కష్టార్జితాన్ని ప్రజలు కోసం ఇచ్చిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, తాను ఎంచుకున్న పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేస్తూ కేంద్రం నుండీ వచ్చే నిధులు నేరుగా పంచాయితీలకు అందించి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా గ్రామాలు అభివృద్ధికి సహకరిస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టించే పరిస్థితి ప్రజలందరూ గమనించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఏ పార్టీ సర్పంచ్ లు ఉన్నా ప్రతి పంచాయతీకి సమానంగా నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి దోహదం చేస్తూనే సర్పంచ్, ఎంపీటీసి లను తలెత్తుకు నేలా చేసిన ఘనత పవన్ కళ్యాణ్ ది అన్నారు. అటవీశాఖ మంత్రిగా ఎవరూ చూపనంత చొరవ చూపి ఆంధ్ర రాష్ట్రంలో పలుచోట్ల ఏనుగులు వలన ప్రజలకు ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలుగజేస్తున్న సందర్భంలో కర్ణాటక రాష్ట్రాన్ని ఒప్పించి కుంకి ఏనుగులు మన రాష్ట్రానికి తెచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ ది అని కొనియాడారు. జనసేన పార్టీ నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించి భారత దేశ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించిందన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా సంబంధిత శాఖలకు వన్నె తెచ్చేలా పరిపాలన అందించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో గరికపాటి చంద్రశేఖర్, ఇర్ల చిరంజీవి, ఢిల్లీ బాబు, బద్రి, పగడాల ప్రతాప్, అరిగెల వేణు, వీర మహిళ కవిత, పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, లక్ష్మణ్, ప్రదీప్ కుమార్, మహేష్, ముని చంద్ర, ముని కుమార్, రమేష్ బాబు, వెంకటేష్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే దినోత్సవం..



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే దినోత్సవాన్ని తహశీల్దార్ శివరామ సుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవిన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శివరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఈస్ట్ఇండియా కంపెనీ 1786లో జూన్ 20వ తేదీన రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. 238 ఏళ్లు తర్వాత రెవెన్యూడే ఏర్పాటు నోటిఫికేషన్ ను ఏపిలో జారీ చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో రెవిన్యూ శాఖ, అత్యంతకీలకమైనదని,ప్రతి రెవిన్యూ ఉద్యోగి రోజు రోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని, విధులు నిర్వహిస్తే, అద్భుత ఫలితాలు ఉంటాయని తహశీల్దార్ శివరామ సుబ్బయ్య అన్నారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా, తొలుత రెవెన్యూ శాఖ స్పందించి, సమస్యను పరిష్కరించేందుకుసిద్ధంగాఉండాలన్నారు.. రెవెన్యూ శాఖలోప్రజలకు అందిస్తున్న సేవలు భూ వ్యవహారాలు వివిధ ప్రయోజనాల కోసం అందించే ధ్రువీకరణ పత్రాలు,పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం రెవిన్యూ సర్వీసులో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసా పత్రలు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలో అర్జీలు సమర్పించుకున్న వారికి బర్త్ సర్టిఫికెట్,వన్ బి అడంగల్,డెత్ సర్టిఫికెట్, తదితర సర్టిఫికెట్లను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ఎస్. దివాకర్,తో పాటురెవెన్యూ అధికారులు, వీఆర్వోలు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రూరల్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ సంస్థ వైస్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో చిత్తూరు మండల మహిళ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆమె పుట్టినరోజులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా కలిగి ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు అనేక సేవా కార్యక్రమాలు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నిర్వహించుచున్నారని చెప్పారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు ఆమె సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా నాయకులు అను, రేవతి, బిందు, టీడీపీ పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజు, రూరల్ మండల అధ్యక్షులు శశికర్ బాబు, తులసి, మేషాక్, శ్యామ్, రాజా, ధరణి, కుమార్, కంద స్వామి తదితరులు పాల్గొన్నారు.



## అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్ : రెండు వాహనాలు స్వాధీనం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిళ్లు దొంగతనం చేసి, తమిళనాడులో విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వివరాలు: పేరు: ఆదంశా 37 సంవత్సరాలు తండ్రి అబ్దుల్ హకీం చిరునామా: 1/3(A)3, పళయపల్లి వసాల్ స్ట్రీట్, చోలమాదేవి గ్రామం, ఉడుమలపేట, తిరుపూర్ జిల్లా, తమిళనాడు ఇతను డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అని శ్రీకాళహస్తి పట్టణం టు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి తెలిపారు. ఆదంశా అనే నిందితుడు, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన మరొక వ్యక్తితో కలిసి ఆంధ్రప్రదేశ్ లో వివిధ ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లను దొంగతనం చేసి, వాటిని చెన్నై లో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇటీవల శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు సందర్భాల్లో మూడు మోటార్ సైకిళ్లను దొంగలించినట్లు తెలుస్తోంది. దొంగతనం చేసిన వాహనాల్లో తిరుగుతూ మళ్లీ దొంగతనానికి యత్నిస్తున్న సందర్భంలో శ్రీకాళహస్తి 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వాహన తనిఖీల్లో నిందితులను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అందాశాతో పాటు వచ్చిన మరో నిందితుడు మోటార్ సైకిల్ వదిలి పారిపోయాడు. ఆదంశాను పోలీసులు అరెస్ట్ చేయడంతో పాటు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరూ కలిసి గతంలో శ్రీకాళహస్తి పరిధిలోని బహదూరపేట ప్రాంతంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌ను దొంగిలించినట్లు విచారణలో వెల్లడైంది. పారిపోయిన నిందితుడు ని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్లు అరుణ్ కుమార్, బాబు, నందకుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్కోణం అగస్త్యేశ్వర స్వామి మహా కుంభాభిషేకానికి ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం అరక్కోణం అరుల్మిగు పార్వతీ అమ్మ సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం మహా కుంభాభిషేకంనకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ప్రధాన అర్చకులు ప్రకాష్ గురుకుల్ ఆహ్వానం పత్రికను అందించారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## అడవుల పరిరక్షణ,మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం మా బాధ్యత

**-గీతం స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు**



**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** చిన్నతనం నుండే విద్యార్థులకు అడవుల పరిరక్షణ-మొక్కల పెంపకం పై అవగాహన కల్పించడం తమ బాధ్యతని స్థానిక భవాని నగర్ లోని గీతం స్కూల్ కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక దివ్యారామం నందు అటవీ శాఖ అధికారి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సి. సెల్వం ఆధ్వర్యంలో గీతం స్కూల్ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ..యోగ అనేది వ్యాయామం కాదని,ఆత్మకు భగవంతుడికి మధ్య అనుసంధానం చేసే ఒక ప్రక్రియ అని తెలియజేశారు. ఆసుపత్రికి డాక్టర్లకు దూరంగా ఉండాలంటే..ప్రతిరోజు యోగా చేయాలని విద్యార్థులకు సూచించారు.తద్వారా ఆరోగ్యంగానూ ఆనందంగానూ జీవించవచ్చని ఆమె వివరించారు.బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన పాఠశాల విద్యార్థులను,వారి క్రమశిక్షణను చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీ సెల్వం అభినందించి, ప్రిన్సిపాల్ శ్రీదేవిని ఘనంగా సన్మానించారు.

## బదిలీ ఉద్యోగులకు ఘన సన్మానం



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న రఘురామయ్యను ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయనను దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయం నుండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా దొరవారిసత్రం ఎంపీడీవో గోవర్ధన్, మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి సిబ్బంది కలసి బదిలీ అయిన ఏవో రఘురామయ్యను ఘనంగా సన్మానించారు ఆయనకు పూలమాలవేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు,ఇదే క్రమంలో పంచాయితీ కార్యదర్శులుగా దొరవారిసత్రం మండల పరిధిలో కొనసాగిన, శిఖామణి, కుప్పుస్వామి, నరేష్, మునిరాజులు ను కూడా బదిలీ చేయడం జరిగింది వారిని కూడా ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా ఎంపీడీవో గోవర్ధన్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు రిటైర్మెంట్లో అనేటివి సహజమే ఏ స్థానంలో పనిచేసిన మంచిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవడం అనేది మన కర్తవ్యం అని తెలుపుతూ బదిలీ అయిన వారు దొరవారిసత్రం మండలంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాసుదేవయ్య పంచాయతీ కార్యదర్శులు,రామయ్య,మధు,ఖాదర్ బాషా,మునిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభకు ప్రాఫిట్ షా కంపెనీ ప్రోత్సాహక పురస్కారాలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు ఎందులోనూ తక్కువ కాదని వన్టౌన్ సిఐ మహేశ్వర అన్నారు. గురువారం స్థానిక హై రోడ్డులోని ప్రాఫిట్ షో రూమ్ నందు పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించేలా ఆత్మీయ సత్కారం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సిఐ మహేశ్వర ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందించారు. సిఐ మాట్లాడుతూ నేడు కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు పుట్టుకొచ్చాయని అయితే గతంలో అనేకమంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. ప్రాఫిట్స్ కంపెనీ ఏరియా మేనేజర్ యార్లగడ్డ మనోహర్ మాట్లాడుతూ ప్రాఫిట్స్ కంపెనీ ఎండి బి. ఎస్. కోటేశ్వరరావు ఆదేశాల మేరకు ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని 100 షో రూమ్ లో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆత్మీయ సత్కారం పేరిట సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాఫిట్ స్టోర్ మేనేజర్ భాస్కర్, హెచ్ఎం హుస్సేన్ భాష లిటిల్ ఫ్లవర్ స్కూల్ హెచ్ఎం జెలింత ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని కౌసర్ హుస్సేన్ 582 మార్కులు, సుమియా భాను 581 లిటిల్ ఫ్లవర్ విద్యార్థిని లకు సిఐ మహేశ్వర ఘనంగా సత్కరించి బహుమతులను ప్రధానం చేశారు.

## శ్రీసిటీకి మెరుగైన విద్యుత్ సరఫరా

**-ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు**



**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** సత్యవేడు సెజ్ పరిధిలోని శ్రీసిటీకి మెరుగైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు తెలిపారు. శ్రీసిటీలోని విద్యుత్ విభాగపు అధికారులతో ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను అనుగుణంగా పరిశ్రమలకు 24 గంటలూ విద్యుత్ సరఫరాను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు.శ్రీసిటీలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం బ్రేకర్స్ నిర్వహణా పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. విద్యుత్ అంతరాయాలను నిరోధించేందుకు వీలుగా కొత్త రిలేస్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇక పరిశ్రమ పరిధిలో అంతర్గత విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకున్నట్లయితే అంతరాయాలను పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అవకాశం వుంటుందన్నారు. అంతర్గత విద్యుత్ సమస్యల అంశాన్ని ఎపిఎస్పిడిసిఎల్ అధికారుల దృష్టికి కూడా తీసుకురావడం ద్వారా సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించేందుకు అవకాశం వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కె.గురవయ్య,చీఫ్ జనరల్ మేనేజర్ డిఏస్ వరకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. సురేంద్ర నాయుడు,డివిజనల్ ఇంజనీర్లు ఎన్.దేవాశీర్వాదం,పి. రవికుమార్, ఎపిట్రాన్స్కో డైరెక్టర్ జెవి రావు,చీఫ్ ఇంజనీర్ డివి కిషోర్ కుమార్,సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్,శ్రీసిటీ జనరల్ మేనేజర్ డి.నరసింహరెడ్డి,శ్రీసిటీ విద్యుత్ విభాగపు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల రామయ్య మృతి పట్ల టీడీపీ నాయకుల సంతాపం



**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మరణం లేని లోటు తీర్చ లేనిదని టీడీపీ నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్‌గా, విద్యావేత్తగా గుర్తింపు పొందిన కంచర్ల రామయ్య మృతి చాలా బాధాకరం అని అన్నారు.అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. పీఈసీని స్థాపించి ఆ ప్రాంత విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను రామయ్య చేరువ చేశారని కొనియాడారు. కంచర్ల శ్రీకాంత్ కుటుంబానికి కుప్పం టీడీపీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతి, లీలా వెంకటేష్, కృష్ణమూర్తి, హైదర్ వాలి ,పన్నీర్, శేఖర్, సోములు పాల్గొన్నారు.

## ట్రావెల్స్ బస్సు ఢీకొని ఒరిస్సా వాసి మృతి..



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణకుంభం సర్కిల్లో గురువారం అర్ధరాత్రి రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఒరిస్సా వాసి మొహిద్దిన్ (33) తీవ్ర గాయాలతో రుయా లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఈస్ట్ పోలీసుల కథన మేరకు.. ఒరిస్సా రాష్ట్రం భద్రక్ టౌన్ మహల్ బజార్ వీధి కి చెందిన ఎస్.కె రెహమాన్ కుమారుడు మొహిద్దిన్ గురువారం అర్ధరాత్రి పూర్ణ కుంభం సర్కిల్లో నడుచుకుంటూ వెళ్తుండగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అతివేగంగా వచ్చి మోహిదీన్ ను ఢీ కొంది. తీవ్రంగా గాయపడిన మొహిద్దిన్ రుయాలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబీకులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వి.ఎల్ లోకనాథం ప్రథమ వర్ధంతి వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ 1985-1986 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు అందరు గతించిన స్నేహితుడు వి.ఎల్ లోకనాథం యొక్క జ్ఞాపకాలు స్మరించుకుంటు శుక్రవారం శ్రీకాళహస్తి సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు వి.ఎల్ లోకనాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక పెద్ద కుటుంబం నుంచి వచ్చారు. వి.ఎల్ లక్ష్మణ స్వామి. వి.ఎల్ అమృత స్వామి. ఈ కార్యక్రమంలో లోకనాథం కుటుంబ సభ్యులు వి.ఎల్ నారాయణ, నాగరాజు,వి.ఎల్ జస్వంత్, స్నేహితులు పసుపులేటి శ్రీనివాస్ కుమార్, శెట్టిపల్లి సురేష్,నాసర్ ఖాన్, ఎం.షరీఫ్, సుబ్రహ్మణ్యం, రమణ, ఎయిర్టెల్ మణినాయుడు, విజయ్ భాస్కర్, భాస్కర్, సూరి, అంజూర్ దినకర్, రూపేష్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మెమో రైళ్ల రద్దు



**ఓజిలి,మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట నుంచి నెల్లూరు తిరిగే లోకల్ రైలు నెంబరు 66035, నెల్లూరు నుంచి సూళ్లూరుపేట తిరిగే రైలు నెంబరు 66036లను శని, ఆది వారాల్లో పూర్తిగా రద్దు చేసినట్లుగా రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరుమూళ్ళ.వరప్రసాద్ శుక్రవారం పేర్కొన్నారు. హైదరాబాదు. నుంచి తుంబరం వెళ్లల్సిన చార్మినార్ ఎక్స్ప్రెస్ శుక్రవారం నుంచి వచ్చే నెల 18వ తేదీ వరకూ తుంబరంకు బదులుగా చెన్నై బీచ్ వరకూ వెళ్తుం దని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారన్నారు. ఈ సందర్భంగా పెద్ద పరియ రైల్వే స్టేషన్ కు వచ్చే ఇరు ప్రాంత ప్రజలు గమనించి సమాచారం తెలుసుకోవాలని రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరుమూళ్ళ.వరప్రసాద్ పేర్కొన్నారు.

# వ్యక్తిగత తగాదాలను రాజకీయాలు చేయవదు

**కుప్పం,మేజర్ న్యూస్ :** ఇద్దరు మహిళల మధ్య చేసుకున్న ఘటనను అనవసర రాజకీయాలు చేస్తున్నారంటూ రాగిమానుమిట్ట గ్రామస్తులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు మధ్య మంగళవారం రోజు నీటి కోసం గొడవ పడడం జరిగిందన్నారు. గ్రామంలో నీటి సమస్యతో జరిగిన ఘర్షణ సమయంలో ఊరిలో లేని అక్తర్ పై కేసు పెట్టారని తెలిపారు. 20 రోజులుగా ఊరిలో లేని అక్తర్ పై కేసు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈ గొడవలను అనవసరంగా రాజకీయం చేస్తూ కొంతమంది తమ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు అక్తర్ పై తప్పుడు ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు.వైసిపి వారు ఇటీవల కుప్పంలో వెన్నుపోటు దినం పేరుతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో అక్తర్ పై పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.ఆనాటి నుండి అక్తర్ గ్రామంలో లేరని, అసలు ఆ గొడవ సమయంలో స్థానికంగా లేని వ్యక్తి ఎలా దాడికి పాల్పడతారంటూ వారు ప్రశ్నించారు.? నీటి కొళాయి విషయమై ఇద్దరు మహిళల మధ్య గొడవ జరిగిన మాట వాస్తవమేనని, అయితే కొంతమంది రాజకీయ కక్షతో అక్తర్ పై తప్పుడు కేసు పెట్టడం దారుణం అన్నారు. ఈ విషయమై అధికారులు, పోలీసులు పూర్తి విచారణ జరిపి, ఇరు వర్గాలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# బోయకొండ గంగమ్మ ఆలయంలో దళారుల దందా

(మొదటిపేజీ తరువాయి)

డోకా లేదంటూ ప్రస్తుత పాలకులను కూడా తమ అవినీతి సొమ్ముతో చెప్పుడు చేతుల్లో పెట్టుకొని అరాచక దందాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఆలయంలో పనిచేస్తున్న కొంతమంది టెంపుల్ ఇన్స్పెక్టర్లు నేరుగా దళారుల అవతారంలో ఇతర రాష్ట్ర ప్రముఖులతో సత్సంబంధాలు నేరపుతూ వారి సిఫార్సు మేరకు అమ్మవారి దర్శనానికి వచ్చేవారికి రాచ మర్యాదలను అందించి అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తూ బడాబడా నజరానాలను అందుకుంటూ తమ అక్రమాదాయాలను మితిమీరి పెంచుకుంటున్నారన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో వినిపిస్తోంది. అంతేకాకుండా నిత్యం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను అభిషేకాలు చేసే అయ్యవార్లలో కొంతమంది తామేమి తక్కువ కాదంటూ తాము కూడా అమ్మవారి ఆదాయాన్ని అప్పనంగా దోచుకునే సత్తా ఉందని విధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా హారతి పల్లెల ద్వారా భక్తుల నుండి కానుకలను తీసుకుంటూ తాము తెచ్చుకుంటున్న సంచుల్లో నింపు వెళ్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తోంది. నిబంధనల మేరకు అయితే ఎక్కడ గాని దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన దేవాలయాలలో ఏ అయ్యవారు హారతి పల్లెల ద్వారా వచ్చే కానుకలను ఆలయ హుండీలో వేయవలసి ఉండగా కొన్ని దేవాలయాలు అలాంటివి ఏమి కనిపించడం లేదు. ఇక బోయకొండ గంగమ్మ దేవాలయంలో అయితే చెప్పవలసిన పనేలేదని తెలుస్తోంది. ఇక్కడ ఉన్నతాధికారి అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఆ సీసీ కెమెరాల కళ్ళు కప్పి మరి కొంతమంది అయ్యవార్లు తమ పంచల్లో నోట్లను దాచుకొంటున్నారు. దళారులైతే ఫోన్ పేల ద్వారా కొల్లగొడుతున్నారు. ఇక అమ్మవారికి భక్తులు సమర్పించే చీర జాకెట్లలో కూడా అవినీతి జరుగుతోందని ఆరోపణలు. అభిషేకాల సమయంలో అభిషేకాన్ని చేయించుకున్న భక్తులకు అందించే ఆశీర్వాదంలో కూడా కొంతమంది అయ్యవార్లు భారీగానే భక్తుల నుండి నగరాలు బలంగానే తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నిబంధనల మేరకు ఆలయంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేకుండా ఆలయంలో పనిచేస్తున్న కొంతమంది అవినీతి సిబ్బంది సాక్షాత్తు అమ్మవారి గర్భ ఆలయ ముందే తమ సెల్ ఫోన్ల ద్వారా అమ్మవారి నిజరూప ప్రతి మన సైతం ఫోన్లో చిత్రీకరిస్తూ ఇతర రాష్ట్రాల్లో తమకు కావలసిన వారికి పంపుతున్నారన్న ఆరోపణలు కోకోళ్ళలుగా వినిపిస్తోంది. నిబంధనలు అందరికీ వర్తిస్తాయన్న విషయాన్ని మరిచి మరి ఉన్నత అధికారి సమక్షంలోనే ఈ అవినీతికి పాల్పడే సిబ్బంది ఫోన్లను వినియోగిస్తున్నారు. గత వైసిపి పాలనలో కోట్ల రూపాయల ఆదాయాన్ని పోగొట్టుకున్న బోయకొండ గంగమ్మకి మారిన ప్రభుత్వం ద్వారా అయినా అమ్మవారి ఆదాయాన్ని పెంచాలన్న ఆలోచన ఎవరికి లేనట్లు కనిపిస్తోంది. ప్రభుత్వాలు మారిన పార్టీలకు అధ్యక్షులు మారిన బోయకొండ గంగమ్మ దేవాలయం మాత్రం మారిన పార్టీల నాయకుల కనుసైగల్లోనే ఉంటుందన్న విషయాన్ని కూడా భక్తులు ఆరోపిస్తున్నారు. బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న మరికొన్ని అవినీతి దందాల గురించి నేటి దినపత్రిక సూర్య మరో సంచికలో పాఠకుల ముందుకు తీసుకురానున్నది.

### దళారులను వదిలిపెట్టను...



దేవదాయ ధర్మదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆలయంలో ఎలాంటి సంఘటనలు జరిగిన ఆ సంఘటనలకు పాల్పడేవారు ఎంతటి వారైనా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏకాంబరం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధులకు తెలియజేశారు. ఆలయంలో జరుగుతున్న దళారుల దందాగురించి ఈఓ ఏకాంబరం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందిస్తూ ఆలయంలో దళారుల ప్యాకేజీ విషయం నా దృష్టికి రావడం జరిగిందని దీనిపై పూర్తి విచారణ జరిపి అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బోయకొండ గంగమ్మ వారి ఆలయంలో భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు తనకు ప్రజాప్రతినిధుల నుండి సహకారం లభిస్తోందని అలాగే కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయంలో ప్రత్యేక నిఘా ఉంచడం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మరింత లోతుగా నిగా పెంచడం కోసం ప్రస్తుతం వాయిస్ రికార్డ్‌తో కూడిన ఆరు సీసీ కెమెరాలు ఆలయ ప్రధాన ప్రాంతాలలో ఏర్పాటు చేశామన్నారు. నిబంధనల మేరకు ఆలయ ఉద్యోగులు నడుచుకునే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు అమ్మవారి ఆదాయానికి విఘాతం కల్పించే వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని కార్యనిర్వహణ అధికారి ఏకాంబరం పేర్కొన్నారు.




# రూ.60లక్షల విలువైన 55 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**నలుగురు స్మగ్లర్లు అరెస్టు.. కారు, మోటారు సైకిల్ స్వాధీనం..**

**ఆత్మకూరు డివిజన్ అటవీ ప్రాంతంలో ఘటన..**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా ఆత్మకూరు అటవీ ప్రాంతంలో 55 ఎర్రచందనం దుంగలతో పాటు, ఒక కారు, మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకుని, నలుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ టీమ్ గురువారం ఆత్మకూరు పరిధిలోని ఆనంతసాగరం ఫారెస్ట్ సెక్షన్‌లో కూంబింగ్ చేపట్టారు. స్థానిక అటవీ అధికారులు టి.శ్రీనివాసులు, సీహెచ్ శ్రీనివాసుల సహాయంతో లోడింగ్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లగా గుడిగుంట ప్రాంతంలో కొందరు కారులో ఎర్రచందనం దుంగలను నింపుతూ కనిపించారు. వారిని చుట్టుముట్టగా కొందరు పారిపోగా నలుగురు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిని తమిళనాడు చెన్నై పరిసర ప్రాంతాలకు చెందినవారుగా గుర్తించారు. వారి నుంచి 55ఎర్ర చందనం దుంగలు, కారు, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు ఒక టన్ను బరువు కల ఈ దుంగలు, రూ. 60లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన వారితో సహా ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


**జనం కోసమే సూర్య**

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా నేడు జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి టిటిడి అన్నీ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు టిటిడి జేఈఓ వి.వీరబ్రహ్మం వెల్లడించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలోని పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఉదయం 6.30 గం.లకు యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. టిటిడి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దాదాపు 1500 మంది వరకు యోగాసనాలు చేసేలా ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. టిటిడి ఉద్యోగులు, సిబ్బంది, టిటిడి కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారు. పేరెడ్ గ్రౌండ్ కు యోగాసనాలు చేసేందుకు వచ్చిన వారికి అల్పాహారం, తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.





# వైభవంగా వకుళామాత ఆలయ తృతీయ వార్షికోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, అంకురార్పణం, మహా శాంతిహెూమం, పూర్ణాహుతి పూజలను నిర్వహించారు. ఉదయం 11గం.ల నుండి 12గం.ల వరకు ఉత్సవ మూర్తులకు అష్టోత్తర శతకలశాభిషేకం, మధ్యాహ్నం 12 గం.ల నుండి 1 గం. వరకు శుద్ధి, అక్షతారోపణ, బ్రహ్మఘోష, ఆచార్య బహుమానం చేపట్టారు. వకుళామాత వారి ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ఆర్.అమరనాథ్, శైలజ దంపతులు వకుళామాత అమ్మవారికి రూ.4.50 లక్షల విలువైన బంగారు పూత పూసిన వెండి కిరీటాన్ని ఆలయ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీకి అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**కుప్పం నియోజకవర్గం :**

1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**

1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# రుతుచక్రాన్ని అర్థం చేసుకుని గర్భధారణకు సరైన సమయాన్ని తెలుసుకోండి

## :డాక్టర్ సునీత సాధు ఫర్టీ

**తిరుపతి మేజర్‌న్యూస్:**

గర్భధారణ కోసం ప్రయత్నిస్తున్న చాలా మంది జంటలకు, ఋతు చక్రాన్ని అర్థం చేసుకోవడం అనేది తల్లిదండ్రులుగా మారే ప్రయాణంలో అత్యంత ముఖ్యమైన ఇంకా తరచుగా విస్మరించబడే దశలలో ఒకటి. అండోత్సర్గము ఎప్పుడు సంభవిస్తుందో లేదా దాని నిడివి, దశలు, ముఖ్యమైన రోజులు వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా సహజంగా గర్భం ధరించే అవకాశాలను గణనీయంగా పెంచుకోవచ్చు. చక్రం ఎలా పనిచేస్తుందనే దానిపై స్పష్టత పొందడం సహజ గర్భధారణ అవకాశాలను గణనీయంగా పెంచుతుంది.ఒక సాధారణ ఋతు చక్రం సుమారు 28 రోజుల వ్యవధి కలిగి ఉంటుంది, కానీ ఇది 21 నుండి 35 రోజుల వరకు మారవచ్చు ఇది ప్రతి మహిళ శరీరానికి అనుకూలంగా ఉండే ప్రక్రియ. ఈ చక్రం నాలుగు ముఖ్యమైన దశలుగా విభజించబడుతుంది:మెన్స్ట్రుయల్ దశ (రోజులు 1- 5): ఈ దశలో ఋతుస్రావం జరుగుతుంది. గర్భం కలగనందున శరీరం గర్భాశయ పొరను యోని ద్వారా బయటకు పంపిస్తుంది. ఇది సాధారణంగా 3 నుండి 7 రోజులు పాటు కొనసాగుతుంది. ఇది కొత్త చక్రం ప్రారంభాన్ని సూచిస్తుంది.ఫాలిక్యులర్ దశ (రోజులు 1- 13): ఇది మీ ఋతుస్రావం మొదటి రోజున ప్రారంభమై అండోత్సర్గం వరకు కొనసాగుతుంది. గర్భం ఏర్పడే అవకాశాన్ని కల్పించేందుకు శరీరాన్ని సిద్ధం చేస్తుంది. ఈ సమయంలో హార్మోన్లు మొలకెత్తే ఫాలికల్స్ను ఉత్తేజిస్తాయి, వాటిలో ఒకటి ప్రబలంగా మారుతుంది. అదే సమయంలో, గర్భాశయం ఒక కొత్త పొరను నిర్మించడం ప్రారంభిస్తుంది.అండోత్సర్గదశ(సుమారు రోజు 14): చక్రం మధ్యలో, అత్యంత పరిపక్వమైన అండం గర్భాశయంలోని అండాశయంనుండి విడుదలవుతుంది. ఇది మీ అత్యధిక ఫలదాయకత కలిగిన సమయం, శుక్రాణువు అందుబాటులో



ఉన్నట్లయితే గర్భం ధరించడానికి ఉత్తమ అవకాశంగా నిలుస్తుంది. విడుదలైన అండు సుమారు 12 నుండి 24 గంటల వరకు జీవించగలదు.ల్యూటీల్ దశ (రోజులు 15- 28): అండోత్సర్గం తర్వాత, శరీరం ప్రొజెస్టెరాన్ హార్మోన్ను ఉత్పత్తి చేస్తుంది, ఇది గర్భం ఏర్పడితే గర్భాశయానికి మద్దతు ఇస్తుంది.

అయితే అండం ఫలదాయకం కాకపోతే, హార్మోన్ల స్థాయిలు తగ్గిపోతాయి, గర్భాశయ పొర క్షీణించడం మొదలవుతుంది%-% దీంతో తదుపరి ఋతుస్రావం మొదలవుతుంది.అండోత్సర్గానికి ముందు ఐదు రోజులు మరియు అండోత్సర్గం జరిగే రోజు కలిపి, ఈ సమయాన్ని 'ఫలవంతమైన సమయం"గా పరిగణిస్తారు %-% ఇది గర్భం ధరించడానికి అత్యంత అనుకూలమైన దశ. శుక్రకణం స్త్రీ పునరుత్పత్తి మార్గంలో 5 రోజుల వరకు జీవించగలదు, అయితే అండం 24 గంటలు మాత్రమే జీవించగలదు. అండోత్సర్గమును ట్రాక్ చేయడం సమయ సంభోగానికి మరింత సమర్థవంతంగా సహాయపడుతుంది. ఋతు నమూనాలను పర్యవేక్షించడం, గర్భాశయ శ్లేష్మంలో మార్పులు, బేసల్ శరీర ఉష్ణోగ్రత లేదా అండోత్సర్గము ప్రిడిక్టర్ కిట్లను ఉపయోగించడం ద్వారా ఇది చేయవచ్చు.మీరు 12 నెలల పాటు నిరంతరంగా గర్భం ధరించేందుకు ప్రయత్నించినా విజయం సాధించకపోతే, మరియు మీ వయస్సు 35 ఏళ్ల లోపల ఉంటే %-% లేదా మీ వయస్సు 35 ఏళ్లు దాటి ఉండి, ఆరు నెలలుగా ప్రయత్నిస్తున్నా ఫలితం లేకపోతే, సంతానోత్పత్తి నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం. క్రమరహిత ఋతు చక్రాలు,పిసిఓఎస్ (పాలీసిస్టిక్ ఒవేరియన్ సింద్రోమ్), ఎండోమెట్రియోసిస్ లేదా తెలిసిన మగవారి వంధ్యత్వంవంటి వైద్య పరిస్థితులకు చికిత్సఅవసరం.మీ ఋతు చక్రాన్ని అర్థం చేసుకోవడం కేవలం ఒక వైద్యపరమైన వ్యాయామం మాత్రమే కాదు అది మీ శరీరంతో, ఆశలతో, మరియు తల్లిదండ్రుల మార్గంలో మీ ప్రయాణంతో మళ్లీ అనుసంధానమయ్యే ఒక శక్తివంతమైన దశ. మీ శరీరం ఏమి చెబుతోంది అనే విషయాన్ని మీరు తెలుసుకున్నప్పుడు, మీరు ఆత్మవిశ్వాసంతో, లక్ష్యంతో ముందుకు సాగగలరు. మీరు తల్లిదండ్రులుగా మారే మార్గంలో ఎక్కడ ఉన్నా, ఓ విషయం గుర్తుంచుకోండి: మద్దతు అందుబాటులో ఉంది, శాస్త్ర విజ్ఞానం మీవైపు ఉంది, ఈ మార్గంలో మీరు ఒంటరిగా లేరని తెలుసుకోవడం మీకు ఆశచేకూర్చుతుంది.

## స్వయంభు శ్రీ వైష్ణవి దేవికి శుక్రవారం పూజలు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని పుదీపట్ల గ్రామానికి చెందిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం ఉదయాన్నే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం రంగురంగుల పూల అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అయినటువంటి మదనపల్లె కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి అమ్మవారిని మరియు నాగభైరవుని ,అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ముడుపులు చెల్లించారు. అనంతరం ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ దినము నాటి ఉభయ దారులు పి ఎల్ కొత్తూరు గ్రామానికి చెందిన ఎర్రం రెడ్డి, మాధవి గారు పాల్గొనడం జరిగింది.





## ఉర్దూ పాఠశాలలో తల్లి తండ్రులు ఆత్మీయ సమావేశం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ఉన్న ఉర్దూ స్కూల్ లో శుక్రవారం ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కలదు 1 వ తరగతి నుండి 7 వ తరగతి వరకు విద్యార్థులకు మంచి ఉపాధ్యాయులతో ఉర్దూ బోధన చేస్తున్నారు ఉర్దూ తో పాటు ఇంగ్లీష్ మరియు తెలుగు భాషల్లో కూడా బోధన ఉంటుందని తెలిపినారు గ్రామస్థులు మరియు పిల్లల తల్లి తండ్రులు సహకరించి ఉర్దూ స్కూల్ నందు పిల్లలను చేర్చి స్కూల్ అభివృద్ధికి తోడ్పడాలని తెలియచేశారు స్కూల్ నందు పిల్లలు నమోదు ప్రక్రియ పెరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు కార్యక్రమంలో ఎం.ఈ. వో.2 మనోజ్ కుమార్, గవర్న మెంట్ ఖాజీ జాఫర్ అలీ,జిల్లా మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సందాని,ఎం.పి.పి.మెయిన్ స్కూల్ హెచ్.ఎం.మురుగేశన్, హెచ్.ఎం.,ఉర్దూ స్కూల్ హెచ్.ఎం జబినా సుల్తానా, సహిత విద్యా ఉపాధ్యాయులు సింధూజ ,రేఖ ,ముస్లింలు పి.ఎం.షాజహాన్ ఖాన్ ,ఖాదర్ షరీఫ్, ఇమ్రాన్,అబ్బాస్, పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల కార్యవర్గ సమావేశం



**చౌడపల్లి రూరల్, మేజర్ న్యూస్:** చౌడేపల్లి మండల గ్రామ కమిటీ అధ్యక్ష కార్యవర్గ సమావేశం బోయకొండ వద్ద జరిగింది. పుంగనూరు నియోజక వర్గ ఇన్చార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) అధ్యక్షతన చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ నందు గ్రామ కమిటి అధ్యక్ష కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దిగువపల్లి పంచాయతీ అధ్యక్షులుగా భూషణ, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కాకతి పంచాయతీ అధ్యక్షులు రాధాకృష్ణ, వెంగళపల్లి అధ్యక్షులు ఆనంద, కాట్ పేరి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి మొదలగు వారిని గ్రామ కమిటీ కార్యవర్గ సమావేశం లో ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిధులుగా నియోజకవర్గ పరిశీలకులు దేవి రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరము కొత్తగా ఎన్నుకోబడిన గ్రామా కమిటీ అధ్యక్షులను కమిటీ సభ్యులను సత్కరించి వారికి దిశ నిర్దేశం చేసి పార్టీ బలోపేతానికి క్రుషి చేసేవిధంగా సలాహాలు సూచనలుతెలియజేసారు. ఈ కార్యక్రమములో గిరిరాజు, బోయకొండ సుబ్బు, రెడ్డి, బాలాజీ, చంద్రమౌళి మరియు మండల నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రేమ జంటకు పెళ్లి



**చౌడపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రేమ జంటకు వివాహం జరిగింది. పెద్ద కొండా మరికి చెందిన సుధాకర్ చారాలకు చెందిన శ్రావణి లు గత కొన్నాళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇరువురు పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. దీంతో రెండు కుటుంబాల వారు అడ్డు పడతారనే ఉద్దేశంతో స్థానిక పోలీస్ స్టేషను ఆశ్రయించారు. ఇరువురు మేజర్లు కావడంతో మాల మహానాడు సమక్షంలో వివాహం జరిపించారు. పోలీస్ స్టేషన్కు సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రేమ జంటను కలిపారు. మాల మహానాడు నాయకులతోపాటు శ్రావణి తండ్రి శంకరప్ప హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కొత్తపల్లి మనీ, నియోజకవర్గ ఇన్చార్జి కృపామని, నాయకులు గుట్ట రెడ్డి శేఖర్ ,సురేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ జన్మదిన వేడుకలు

**నగరి మేజర్ న్యూస్ :** నగరి నియోజకవర్గం నింద్ర మండలం నగరి చరిత్రలో తిరుగులేని ఆధిక్యంతో విజయం సాధించి, నగరి నియోజక వర్గం అభివృద్ధి-ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ జన్మదినోత్సవం సందర్భంగా నింద్ర మండల కేంద్రం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, అన్నదానం చేసిన నింద్ర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

**ఎమ్మెల్యే గాలి భాను జన్మదినం ఊరు వాడ సంబరం :** నగరి నియోజకవర్గం విజయపురం మండలం ఇళ్లత్తూరు గ్రామం నందు ఘనంగా జరిగిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు.

**ఎమ్మెల్యే భాను పుట్టిన రోజు సందర్భంగా ఆలయంలో పూజలు**

నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పుట్టినరోజు సందర్భంగా నగరి దేశమ్మ గుడి ఆలయంలో పూజా కార్యక్రమంలో నగరి రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి సాయి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటి స్థలాలు సంబంధించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**నగరి మేజర్ న్యూస్ :** విజయపురం మండలంలోని కె.వి.పురం దళితవాడలో విజయపురం మండల నాయకులు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన గత నెల సచివాలయ దగ్గర నిరసన దీక్ష సందర్భంగా కె.వి.పురం దళిత వాడు ఇంటి స్థలాల్లో నెలలో పరిష్కరిస్తామని చెప్పి పరిష్కారం ఎందుకు చెప్పలేదని ఈరోజు ఎమ్మార్వో గారిని నిలతీయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్వేనెంబర్ 183 నందు సుమారు 78 మందికి ఇంటి పట్టాలు జగనన్న కాలనీ పేరు పైన ఇవ్వడం జరిగింది. పట్టాలు ఇచ్చారు కానీ ఇంటి స్థలాలు చూపించడంలో రెవెన్యూ అధికారులు మరిచిపోయారు. దీనిపైన గత కొన్ని నెలలుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో పోరాటం చేయడం జరిగింది. కానీ రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఇంటి పట్టాలను మీరే అన్ని పట్టాలన్న రిజిస్ట్రేషన్ చేసి కూడా ఇవ్వడం జరిగింది . కానీ మీరు ఇచ్చిన పట్టాలకు సంబంధించి ఇంటి స్థలాలు చూపించాలని అడుగుతున్నప్పటికీ రెవిన్యూ అధికారులు ఎందుకు చూపించడం అసలు మీరు ఇచ్చిన సర్వే నెంబర్లు 183లో భూమి ఉందా లేదా భూమి ఉంటే ఎందుకు పట్టాలు ఇచ్చిన స్థలాలను చూపించలేదు రెవెన్యూ అధికారులు స్పష్టమైన కారణం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాలు చూపించడం వలన అధికారులకు ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా లేక కావాలని అధికారులు కాలయాపన చేస్తున్నారా చెప్పాల్సిన బాధ్యత విజయపురం రెవెన్యూ అధికారులు,కావున సిపిఐ పార్టీగా ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వారికి ఇంటి స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాలు చేసిన ఒక నెల రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెల పూర్తి కావస్తున్న పరిష్కరించని రెవెన్యూ అధికారులు . కావున నగరి శాసనసభ్యులు ఎమ్మెల్యే గారు కూడా ఈ సమస్య పైన స్పందించి న్యాయం చేయాలని సిపిఐ పార్టీగా కోరుతున్నము ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా నాయకులు ఏసు పాదం,సుబ్రహ్మణ్యం రవి పాల్గొన్నారు

## యోగాంధ్ర ను విజయవంతం చేద్దాం ఎంపీడీఓ ప్రసాద్

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**



ప్రతి ఒక్కరూ యోగా ని తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఎంపీడీఓ ప్రసాద్ పిలుపునిచ్చారు. జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగ యోగాంధ్ర ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.వైద్యపరంగా,మానసికంగా మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు యోగా కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు,రైతులు ప్రతి వర్గం వారూ యోగా చేయడం ద్వారా మేలును పొందవచ్చని వివరించారు.సర్వత్రా యోగా పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు,శిబిరాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. గ్రామీణ స్థాయిలో స్వచ్ఛంద సేవకులు,సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు,యోగా గురువులు పాల్గొన్నున్నారు. మన ఆరోగ్య భద్రతకు యోగా మార్గదర్శకం అవుతుంది,అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దాం అంటూ ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## 'మలేరియా మాసోత్సవం-ఫ్రైడే -డ్రై డే

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండల పరిధిలోని కొట్టాల పీహెచ్ సి ఆధ్వర్యంలో ఐతేపల్లి గ్రామపంచాయతీలోజిల్లా మలేరియా అధికారి డాక్టర్ జి.కే.రూప్ కుమార్ ఆకస్మిక తనిఖీనిర్వహించారు.ఈ సందర్భంగా ఐతే పల్లి మండల ప్రజా పరిషత్ స్కూల్ మరియు ఐతే పల్లిగ్రామంలో ఇంటింటా లార్వా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్ మాట్లాడుతూ ఇకపై ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రై డేనిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా కొట్టాల పి.హెచ్.సిపరిధిలో ఐతే పల్లి లో మండల ప్రజా పరిషత్ స్కూల్ దగ్గర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ప్రతి శుక్రవారం ఫ్రైడే – డ్రై డే,లో భాగంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గ్రామలలో నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలని,పంచాయతీ సెక్రటరీ కి తెలియజేశారు.గ్రామాలలో ముకికి నీరు నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోధకాలు, మెదడు వాపు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారావచ్చేవాటర్ శాంపిల్ తరచుగాపరీక్ష చేయాలనీ, హెల్త్ అసిస్టెంట్ కుతెలిపారు. ఈ కార్యక్రమం లోఎస్ యుఒ యు . శివయ్య,తిరుపతి ఎంపి హెచ్ఈఓ ఎస్.సూరాజుదిన్, కొట్టాలఎంపిహెచ్ ఈఓ సి.ఈశ్వరయ్య ,తో పాటు టి.చింతామణి,జి. వెంకటేష్,ఆర్.ముని కుమారి,ఎం.గంగయ్య,ఎన్.లక్ష్మీదేవి,యశోద,సుమతి,ఆశ,సుజాత ఐతే పల్లిమండల ప్రజా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలపై దాడి కలచివేసింది : చింతా మోహన్




**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం మండలంలో మహిళపై జరిగిన దాడి తనను కలచివేసిందంటూ కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పంలో పర్యటించిన ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులకు ముందు నారాయణపురం గ్రామానికి చెందిన శిరీష అను మహిళను చెట్టుకు కట్టివేసి, కొట్టడం బాధాకరమన్నారు. ఈ ఘటన మరువకముందే రాగిమానుమిట్ట గ్రామంలో నస్మా పై జరిగిన దాడి మహిళలకు రక్షణ కరువయ్యింది అనడానికి తారా?నమన్నారు. కారణం ఏదైనా మహిళలపై దాడి చేయడం అమానుషమన్నారు. కూటమి పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమన్నారు. అనంతరం ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యాధికారిని, సిబ్బందిని పలకరిస్తూ, ఆరోగ్య కేంద్ర సౌకర్యాల పట్ల ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రానికి విచ్చేసే రోగుల సంఖ్యను, వారికి అందిస్తున్న సేవల పట్ల విచారించారు. పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, వారికి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు.

# స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పలమనేరు మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికో ఉన్నత పాఠశాలలో ప్రతి మూడవ శనివారం ఉదయం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా చెట్టు నాటే కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జూన్ 21వ తేదీ అంతర్జాతీయ



యోగా డే కార్యక్రమము ను మొట్టమొదటిసారిగా నిర్వహించబోతున్న రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యోగ డే దినోత్సవ వేడుకలను జిల్లా మండల స్థాయిలో విజయవంతం చేయాలని పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు: ఏఐటియుసి

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి ఇలపా నాగేంద్ర బాబు ఆక్రోశం వెలిబుచ్చారు. శుక్రవారం కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపు మేరకు సూళ్లూరుపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటల విధానంగా మారుస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం దుర్మార్గమని న్నారు. అదే విధంగా షిఫ్టుల పద్ధతిలో ఉద్యోగాలు చేసే మహిళలకు రాత్రిపూట ఉద్యోగ బాధ్యతలు ఇవ్వడం శోచనీయమని ఇటువంటి కార్మిక వ్యతిరేక పద్ధతులను ప్రభుత్వాలు విడనాడాలని హితవు పలికారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదని చాలీచాలని వేతనాలతో బ్రతుకులు వెల్లదీస్తున్న సదరు కార్మికులకు సంక్షేమ పథకాలనైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ అంగన్వాడి వంటి స్కీం వర్కర్లను వెట్టి చాకిరి చేసేటువంటి బానిసలుగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు తీర్పుల అనుగుణంగా కనీస వేతనం 35 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించడం దుర్మార్గమని వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని అంతే కాకుండ విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వ్యతిరేక విధానాలను విడనాడకపోతే జరగబోవు కార్మిక ఉద్యమాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు టి రమణయ్య, నాయకులు బాలు,చెంచమ్మా,ఖాసిం, శీనయ్య,ఉదయ్ మరియు కార్మికులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్కు సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలి

### – ప్రథమ మహాసభలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి వాణిశ్రీ

**సత్యవేడు, మేజర్ న్యూస్:** అంగన్వాడీటీచర్స్ కు హెల్పర్స్ కు చెల్లిస్తున్నగౌరవ వేతనాలకు సంబంధం లేకుండా వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి వాణిశ్రీ కోరారు. శుక్రవారం అంగన్వాడి సిఐటియు యూనియన్ అధ్యక్షులు పద్మ లీల అధ్యక్షతన సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో అంగన్వాడి సత్యవేడు ప్రాజెక్టు ప్రథమ మహాసభలు జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వాణిశ్రీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలన్నారు.అలాగే అంగన్వాడి కేంద్రాల్లో అమలవుతున్న యాప్లకు సంబంధించి ఓటిపి విధానాన్ని రద్దు చేయాలన్నారు.దీంతోపాటు ఫోటో క్యాప్చర్ హాజరు విధానాన్ని కూడా ఎత్తివేయాలన్నారు. అంగన్వాడి సమస్యలపై జూన్ 23వ తేదీన నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ట్రెజరర్ రాజేశ్వరి,ప్రాజెక్ట్ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.



# రెవెన్యూ దినోత్సవంలో బహుమతులు అందజేత

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో రెవెన్యూ దినోత్సవం కార్యక్రమంలో శుక్రవారం మండల తాసిల్దార్ రామయ్య ఆధ్వర్యంలో రెవిన్యూ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ సిబ్బంది, రెవిన్యూ అధికారులు, మండల సర్వేయర్లు వివిధ రకాల ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్లో మొదటి విజేతగా తసిల్దార్ రామయ్య



గ్రూపుకు మొదటి బహుమతి టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు, అదేవిధంగా డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్ గ్రూపుకు కబాడీ పోటీల్లో మొదటి బహుమతి విజయ్ శేఖర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు, సర్వేయర్లు మొదటి బహుమతిగా కీర్తి, శకుంతల, శ్రీలత మొదటి బహుమతులుగా పురుషోత్తం రెడ్డి, తాసిల్దార్ రామయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు, గెలుపొందిన వారందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు ప్రతి ఒక్కరికి రెవెన్యూ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ఘనంగా జమదగ్ని తపస్సు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ సుద్దుగుంట గ్రామంలో



వెలిసిన మాతమ్మ తిరునాళ్లు భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద జమదగ్ని తపస్సు వేడుకలు నిర్వహించారు. ఆలయ వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జమదగ్ని తపస్సు తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ లతా బాలాజీ, యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉభయదారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సెంట్రల్ బస్ స్టేషన్‌లో పోలీసుల సోదాలు

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** తిరుపతి ప్రజా రవాణా శాఖ సెంట్రల్ బస్ స్టేషన్ లో గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఈస్ట్ సిఐ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది సోదాలు చేశారు. బస్సు స్టేషన్ లో ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ ను పరిశీలించి విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందికి సిఐ శ్రీనివాసులు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. బస్సు స్టేషన్లో అనుమానితులు ఎవరైనా తచ్చాడు తుంటే వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలన్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ సమయాలలో జేబు దొంగలు పట్ల ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సీసీ కెమెరాలను 24గంటలు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐ శ్రీనివాసులు నేతృత్వంలో పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుతుంటే అట్టి వారి నుండి ఫైన్లు వసూలు చేశారు. రికార్డులు లేని వాహనాలను సీజ్ చేశారు.

# ఘనంగా రెవెన్యూ డే

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా రెవిన్యూ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రెవెన్యూ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించి, రైతులకు అడంగల్ నందు 18 కాలం యొక్క విషయాలను, పేరడంగల్ యొక్క విషయాలను 10-1 పుస్తకం యొక్క విషయం మరియు రైతులకు అడంగల్ కాపీలు




రీసర్వే ఉపయోగం గురించి తెలియపరిచారు. మండల సర్వేయర్ గొలుసు కొలత యొక్క విషయాలను,రీసర్వే యొక్క విషయాలను ఉపయోగాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రాయల్, సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు, మండల సర్వే నాగరాజ్, విలేజ్ సర్వే బాలకృష్ణ, ఏఎస్ఓ మోహన్ విఆర్ఓలు భార్గవ్, రమేష్, జ్ఞానేంద్ర, వీఆర్ఏలు విజయ్,కృష్ణ, గిరిజమ్మ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పాండురంగన్‌పై పీడీ యాక్ట్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ఎక్సైజ్‌సర్కిల్ పరిధిలో పాలసముద్రం మండలం నరసింహపురం అయ్యావారికండిగా గ్రామానికి చెందిన పాండురంగన్ అనే వ్యక్తి మీద పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు కేతులపై పది కేసులు నాటు సారా కేసులు ఉండడంతో అతనికి పలుమార్లు హెచ్చరికలు జారీచేసిన తిరిగి అదే వ్యాపారం చేసి ఉండడంతో జిల్లా ఉన్నత స్థాయి అధికారులు మేరకు అతనిపై పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి అతన్ని కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ శిరీష దేవి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ విధమైన నాటు సారా వ్యాపారస్తులను వృత్తిగా ఎంచుకొని వారు చట్ట ప్రకారం శిక్షించబడుతుందని ఆమె తెలిపారు.

# ఘనంగా రెవెన్యూ డే

**తడ మేజర్ న్యూస్:** తడ తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా రెవిన్యూ డే కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం రెవెన్యూ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించి, రైతులకు అడంగలలో 18 కాలం



యొక్క విషయాలను, పేరడంగల్ విషయాలను10-1 పుస్తకం యొక్క విషయం, రైతులకు అడంగల్ కాపీలు రీసర్వే ఉపయోగం తెలియపరిచారు. గొలుసు కొలత యొక్క విషయాలను, రీసర్వే యొక్క విషయాలను ఉపయోగాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగానికి గంగ జలాలు విడుదల చేయాలి: నేదురుమల్లి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలో సాగు, త్రాగునీరు లేక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్‌కు 200 క్యూసెక్కుల గంగ జలాలు విడుదల చేయాలని వైఎస్సార్సీపీ వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికోరారు. ఆయన శుక్రవారం వాకాడులోని తన నివాసంలో వాకాడు, చిట్టమూరు, కోట మండలాల నాయకులు, కార్యకర్తలు, రైతులతో సమావేశమయ్యారు. రామ కుమార్ మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, అలాంటి రైతులకు ఎడగారు సాగుకు అవ సరమైన సాగునీటిని అందించేందుకు అధికారులు సహకరించాలన్నారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనకాకుండా రైతులను ఆదుకోవాలన్నారు. వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ ఆధారంగా దాదాపు 20వేల ఎకరాల ఆయకట్టు రైతులు ఉన్నారన్నారు. అలాగే బ్యారేజ్ నీటి నిల్వ ఆధారంగా ఇరువైపులా సుమారు 6 వేల తాగునీటి బోరు పాయింట్లుకు నీరందుతుందన్నారు. ప్రస్తుతం బ్యారేజ్లో చుక్క నీరు లేకపోవడంతో రైతులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతు న్నారన్నారు. బ్యారేజ్ నీటి ఆధారంగా ప్రతి రైతు కూడా పంటలు విస్తారంగా సాగు చేయడం జరిగిందన్నారు. 2023లో ఎగువ ప్రాంతంలోని కళ్యాణ డ్యామ్లో 15 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నప్పుడు తాము రాజకీయాలకు అతీతంగా 200 క్యూసెక్కుల నీటిని బ్యారేజ్కి విడుదల చేయడం - జరిగిందన్నారు. ప్రస్తుతం కళ్యాణ డ్యామ్లో 40 టీఎంసీల నీటి నిల్వ ఉన్నప్పటికీ నీటిని విడుదల చేయకపోవడం బాధాకరం. ఎండుతున్న పంటలను కాపాడేందుకు తెలుగు గంగం అధికారులు చొరవ తీసుకుని 200 క్యూసెక్కుల నీటిని బ్యారేజ్కి విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో -నాయకులు కొడవలూరు దామోధర్రెడ్డి, గూడూరు సుధాకర్రెడ్డి, దేవరెడ్డి నాగూర్రెడ్డి, మల్లాం శేషురెడ్డి, సుధాకర్నాయుడు, గూడూరు వెంకటేశ్వర్లురెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వాకాటి రవి, నెల్లూరు పెంచలరెడ్డి, తూపిలి మధురెడ్డి, శేషారెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లురెడ్డి, రైతులు పాల్గొన్నారు.





# నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

**రేణిగుంట మేజర్‌న్యూస్:** నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రేణిగుంట మండలం శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ముందస్తు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బీజేపీ నాయకురాలు జీపాలెం తేజవతి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెజోవతి పాఠశాల విద్యార్థులతో , ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బందితో కలిసి యోగాభ్యాసం చేశారు. శరీరం మనసు ఆత్మను సమతుల్యం చేసేదే యోగ అని, యోగాభ్యాసం వలన మనిషి శారీరకంగానూ మానసికంగానూ దృఢత్వాన్ని పొందుతారన్నారు. మన దేశం తలమానికంగా కీర్తించే యోగా కి ఈనాడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది అని, ఆనంతరం విద్యార్థులతో కలిసి యోగాభ్యాసంలో పాల్గొని ఆసనాలు వేయడం ఆనందం కలిగించిందని పిల్లలతో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ స్ఫూర్తి మాట్లాడుతూ పిల్లలతో ప్రతిరోజు యోగా చేయించడం వారి భవిష్యత్తు మరింత శక్తి వంతమవుతుందన్నారు.

# ప్రారంభ దశలో వివిధ శాఖల సమన్వయంతో మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టవచ్చు

### జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు అర్చన మంజుదార్

### లైన్ డిపార్ట్మెంట్ సహకారంతో జిల్లాల్లో మహిళలపై జరుగుతున్న నేరలను అరికట్టే దిశగా కృషి చేస్తాం.. కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

### జిల్లాలోని మహిళలపై జరుగుతున్న నేరాలను అరికడుతూ.. మహిళా సాధికారత దిశగా కృషి చేస్తాం: ఎస్పీ హర్షవర్ధన రాజు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రారంభ దశలో వివిధ శాఖల సమన్వయంతో మహిళకు కావాల్సిన అవసరాలను తీర్చగలితే వారి మీద జరుగుతున్న నేరాలను అరికట్టవచ్చు అని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు అర్చన మంజుదార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జన్ సున్వై పై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్ పి హర్ష వర్ధన్ రాజు , అర్చన మంజుదార్‌తో కలిసి పాల్గొన్నారు. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ ప్రారంభ దశలో వివిధ శాఖల సమన్వయంతో మహిళకు కావాల్సిన అవసరాలను తీర్చగలితే వారి మీద జరుగుతున్న నేరాలను అరికట్టవచ్చు అని తెలిపారు. ప్రతి శాఖలోనూ అంతర్గత మహిళా కమిటీని ఏర్పాటు చేయాలని తెలిపారు. పని చేసే ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న నేరాలను నిరోధించాలంటే ప్రభుత్వ ప్రైవేటు సెక్టార్లు పోష్ యాక్ట్‌ను పటిష్టం చేయాలన్నారు. ప్రతి సమస్యలను మహిళలకు సంబంధించిన ప్రతి సమస్య







జాతీయ మహిళా కమిషన్ స్పందిస్తుందని తెలిపారు. మహిళలపై నేరాలు ఎక్కువ కావడానికి కారణం సరైన అవగాహన లేకపోవడం భద్రత కలిగించకపోవడం ప్రధాని కారణమని తెలిపారు. అన్ని రకాలగా మహిళలకు రక్షణ కల్పించడం వలన నేరలను తగ్గించవచ్చును తెలిపారు ఇతర రాష్ట్రాలలో బాల్య వివాహాలు జరగడం వలన యుక్త వయసులోని గర్భందాల్చడం వంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి అరికట్టే దిశగా.. కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ సూచనలు క్రమం తప్పకుండా పాటించి లైన్ డిపార్ట్మెంట్ సహకారంతో జిల్లాలో మహిళల పై జరుగుతున్న నేరాలను అరికట్టే దిశగా.. కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో నీ గ్రామ/ వార్డు సచివాలయం మంచి సిస్టమ్ ఉందని, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ సూచనలు మేరకు జిల్లాలోని మహిళలు పడిన జరుగుతున్న నేరాలపైన అరికట్టే దిశగా ఫోకస్ చేస్తామని తెలిపారు. మహిళా సాధికారత సాధించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ మెంబర్ రోఖాయా బేగం, మహిళా పోలీస్ డిఎస్పి శ్రీలత, కృష్ణకుమారి జాయింట్ డైరెక్టర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.